భామదానమియ్య, విభుడుపోవుటవల్ల ఒక్కవింతతోచెను, అయినగాని తనకు గలుగువింత వసుకియ్యవలెనుగాని వెనుకవస్తువునేను కరలిపొమ్మ నేలనుచు సత్యభామను పదహారువేలసతులజేరి, వింతగాను,తోలిపంపిరి వేడ్కలలరగా, వెలయుగాను నగరిలోను తల్లిదండ్రులుగాను తలిదండ్రు లివ్వవలెను సకలజనులకు, నందుడాయశోదదేవి యిందుగయుండగాను। దేవిదానమిచ్చుటేమొ తెలియదాయెను, పట్నంపుస్త్రీలయిన వచ్చినా చెల్లుగాని, వేశ్యకాంతదానమియ్య ధర్మమున్నదా, స్నానమాచరించి మంచి సతసవన్నె పట్టుగట్టి, మేనసొమ్ములన్ని బెట్టిమెరపుతీర్చెను, పొంకమయినభూషణము లలంకరించిగంధం, పొంకముతో సతులువేగ అపుడమర్చిరి, అందముగాతో తులసిదేవిజరుగు అలికిముగ్గుబెట్టి, పణతి సకలోపచారమున పూజచేసెను, హేమమయోరత్న గజాపీఠమందు, నీమమలరవుంచెదళము నేర్పుతోడను, అతివకుతాంబూళము చెలులు అందియిచ్చుచుండగాను॥ భూషణములు మెరయుగానుకదలివచ్చె, వచ్చి నారదునికిమ్రొక్కి వసిగానిలువగాను, హెచ్చిదేవముని చాలమేలు మేలనే, వెలదినీకుగల ధనమ్ముశీఘ్రగదెచ్చి విభునికిస్తే, యెంతసేపువిష్ణు మూర్తినిచ్చిపోదును, అనగనవ్వి భీష్మపుత్రివినయమొప్పమ్రొక్కినిలిచి ఘనులుమీరు యెరుగరానికార్యమున్నదే సకలజగములెల్ల యితని గర్భగృహములోనుగలవు, వనజనాభుడితడు సత్యవంతుడాయెను, ఆది మూలమయిన విష్ణుడను దైవమా యేనేమొ, వేదములుశాస్త్రములు తెలసియున్నను, తులసిదళము చేతబట్టి తూగవలెను అనుచుబాల, చెలియమానితోడ త్రాసుపతినబెట్టెను మొదలుమట్టుధనములంతా మొత్తాలంటాతీసివేసి, చెలియకుడకలో తులసిదళమునుంచెను. అపుడు సకల జనులుజూడ అద్భుతమువిష్ణుమూర్తి కపటమేమిలేక తూనికమరజొచ్చెను, అపుడురుక్మిణీవిజూచి అమ్మనీవు తులసిపూజ, యెన్నగాను జేయుటాచెకలగభాగ్యము, శబరికాదు యేమోకానవచ్చునో వినోది॥ మగువతులసిదళములోదె మహాభాగము॥ తులసిదళము మహిమయెవరుపాడినాగాని, పరమపదవీగలుగు మహాపాతకములు పంచిపోవును.

మొదటిపటలము

శ్రీకరముగ తులసిపూజచేసి విష్ణుసేవజేసి, నేకదంపతులంచి తులసిమహాత్మ్యం విస్తరించెద, మహామునులార తులసిమహిమ మహిమకెల్లదొడ్డ మహిమలెస్సపూజచేసి భూతికొందరూ, పుత్రపౌత్రసమస్తమయిన భోగమనుభవింతురిగాని, పవిత్రులై జనిస్తురెల్లకాలము, తెలుగుపట్నానరాజు రేలుచుండెసుతులులేక, చెలిమీరదప్పి చింత సేయుచుండెను, అంతలోవశిష్టమౌని అచటికేతెంచిరాగ. చింతదీరువిధము అతనికి చెప్పబూనిరి, వృద్ధులయిరియికనుమీరుమెరువులేదుగాన, శుద్ధమయిన తులసిపూజ చేసుకొమ్మనె, విన్నమొదలుకునిరాజు బూమిదున్నిపదునుజేసెనుమీర మంచితులసివనము వేసెను॥ పాలునెయ్యి చెరకు మంచిపానకంబు తేనె నారికేళజలమువేసి కొన్నాళ్ళు పెంచిరీ, సాదరము గదంపతూలు సకలోపచారంగాను, క్రమముమెరిగి పూజనేడాది జేసిరీ అంతముసలితనముబోయెకొంతచిన్నవయసువచ్చె, రాజుకికాంతుడనుచు సతులుకలిరి వేడ్కతో భరతుడనుపేరు ప్రఖ్యాతిగాని అతనికిచ్చె, రాజ్యమేలేభరతవంశమతేనీపేర ప్రబలమాయెను॥ సరసముగ సౌఖ్యమిచ్చు స్వామిసన్నిధిజేర్చున్, పరమశోభనామిది ప్రథమపటలము.

రెండవపటలము

ఓవిప్రులార మీరుఒకకథావినుడుమీరు బాయు సకలవిధము లయినపాతకమ్ములు మేలుగానుమంచితులసిమీదనుండి వచ్చునట్టిగాలి బారితే మహాదోషముల హరియించెను॥ తొల్లిలుబ్ధకుండెపీడు దోషకారి మెరుకవానికల్లవాడుకలిమిపోతు కాడుమూలుపిటటిలవధన్ నుండుము నుజాలనాడలగొట్టిచంపివేసి మాంసమారగింపుచుండెను॥ నరులజంపిభోనురుపసిమనిషిమాంస మారగింపుచుండెననేకకాలము॥ యీవిధమున భోజనములుజీరహింపవలె జేసెతోవసడచుపాపులాను సంహారించెను,

ఒకనాడుభార్యజంపిమాంసమారగింపుచుండె, ఒకనాడు తల్లిదండ్రుల నుగ్గుజేసెను,ప్రాణులెవరుదొరకకున్న భక్షణార్థమయి తనఆత్మసుతులగొట్టి తాంబోంచేసెను. మరణసమయమందు దేవ మహిమతోచ లేదుగాని పుణ్యవశమున నతనిమీదతులసిగాలిబారెను. తులసిగాలి బారినపుడే యమభటులువచ్చి కపటమూతో వాణ్ని బట్టికొట్టిరి, వినయముతో విష్ణుభటులువీని దగ్గరకువచ్చియమభటులనుపారదోల విష్ణుపురికి దెచ్చిరి, కాలకింకరూలు యెమునికిప్రకారమూ తెలియజేయ చాలకోపించియముడు విచారమూనుబూండెను, దోషకారియెరుకవాణ్ని చూచి తేనుపాతకములు వాసుదేవపురిదొరుకుటవరుసయేమిటో, తెలుసుకోకమనసులోని తెగులు పోశవద్దనుచు లేనిబలముతోను వేగిరమున పయనమాయెనూ

భూతగణములుగొలువుగాను మహిషరాజు మంచికారుపోతునెక్కివేగవిష్ణుపురికివచ్చెను, నిల్చినావునీవు దండకార్యములకుకతన్ జేసి బలముదీసివేసినావుభాగ్యమగునా, చెక్కింపవలెనీణ్ని చెక్కివెయ్యవలను డొక్కడొక్కసందునాను వీనితొక్కవలెనయా, ఘొట్టచించవలెను వీణ్ని కట్టిపెట్టికొట్టవలెను కొట్టిమంటలందునా పెట్టవలసయూ, దుండగీడు దోషకారిదొంగవంటివాడు దేవ నీదండనుండతగడు నాదండకంపుము గురుతుగానుమరలమరల వాడినరకమునకు పాత్రుడయిన యెరుకవాణ్ని తెచ్చినావు యేమిశాపము. దశాపాతకములన్నిముందుజేసినాడు తుదకు అగణితమతనిమీదతులసిగాలిబారెను, తులసిగాలిబారుటావె యెరుకవానికిమోక్షమిస్తిదోషమితనియందు లేదుగానయముల్ పొమ్మనే, అనుచు విష్ణుమూర్తిబల్కహర్ష మందియముడు తనలోకమునకు తరలివచ్చెను, తులసియింటనిల్పువారు తులసిపూజచేయువారు తులసిముందుభక్తులైన మొక్కువారలు తెలసివారిదిక్కునయమభటులు చేరలేరుగానస్మరించితేను మోక్షమిచ్చు పుణ్యమొచ్చు ద్వితీయపటలము.

తులసీదళము సంపూర్ణము.

ప్రకటన

మావద్ద స్త్రీల కుపయోగకమైన పాటలు, కథలు. చరిత్రలు మొదలయిన అనేకరకములు పుస్తకములు దొరుకును.

అడవిగోవింధనామములు	రుక్మిణీదేవిముచ్చట
తులసిపూజాకల్పము	సీతాకళ్యాణము
పారిజాతపల్లవి	నూతనవేడుకపాట
కృష్ణజననము లాలిపాట	సీతసమర్త
మేలుకొలుపులు	అప్పగింతలపాట
లక్ష్మీదేవి స్వాగటాలాట	ధర్మరాజు జూదం
నూతన మేలుకొలుపులు	ధర్మాంగదచరిత్రపాట
నలుగుపాటలు	మంగళహారతుల శతకం
ఊర్మిళాదేవినిద్ర	వరదరాజుపెండ్లి
శ్రీకృష్ణజననము	చిలుకముగ్గుపాట
కుశలవ కుచ్చలచరిత్ర	సత్యభామసరసం
కుశలవుల యుద్ధం	సవతులకయ్యము
కుశలాయకం	రాములవారి అలకపాట
లంకాయాగం	రుక్మిణీదేవి సీమంతం
శాంతగోవిందనామములు	సీతఅగ్నిప్రవేశము
పెండ్లిగోవిందనామములు	

వలయువారు:

పేపరుపప్లయి బై పార్టీ. ఇ. జి. నెం. 94.
గ్రామసేవా ప్రెస్, రాజమండ్రి. కా. 2500 లు. ఇ. జి. నెం 106

8

శ్రీ ర స్తు.

శ్రీ రా మ జ య ం

తులసీ గోవిందనామములు

స్టాకిస్టు:

యన్. అప్పలస్వామి అండ్ సన్సు,

బుక్సెల్లర్సు, అండ్ పబ్లిషర్సు రాజమండ్రి.

1947

వెల రు 0—1—0

1

శ్రీ ర స్తు.

శ్రీరామచంద్రాయనమః

గోవిందనామములు

మొదటి పదమునకు గోవిందారామ అని రెండవ పదానికి

గోవిందా అని ప్రతిచరణమునకు పాడేది.

భక్తితో తులసికి గోవిందరామ, పాతుఅయినా జేతు గోవిందా కృష్ణతులసమ్మకు, మొక్కుఅయినా జేతు, నిత్యవుదకంబులు, నిర్మళం బుగాబోతు; భాగీరథినీరు, భమిడిబిందెలుబోతు, పాదములుగడిగియు, పైజల్లుకొందును కంచుకొప్పెరతో, కాశివుదకంబుబోతు, విరివిగల కొమ్మలతో, విస్తీర్ణమైయుండు, కడచరకొమ్మకు పరగనైదోదళము, గోమయందెచ్చియు, బృందావనవనం అలకీ, ముత్యాలముగ్గులు, ముద ముతో నేబెడుదు వజ్రాలముగ్గులు, వరుసతో నేబెడుదు, కెంపుల ముగ్గులుసొంపుతో నేబెడుదు, పచ్చలాముగ్గులతో, పద్మాలునేబెడుదు తామరాపద్మము, యేప్రొద్దుబెడుదు, అష్టదళపద్మము, నిష్టతో నేవుందు ఒనరచాతుర్మాస్య, ఒకద్వాదశినాడు నీయమ్మతో ప్రజలు నిన్ను పూజించితే, అష్టహారతితోను, అరువైవేలవత్తులేసి, యేకహారతిలోను, వెయ్యికోట్లవత్తులేవేసి, పంచహారతితోను పదివేలవత్తులేసి, రాగి పళ్లెంలోను, లక్షవత్తులువేసి, ఆవునెయ్యితోను, మహాలక్ష్మికి దీపంబు వుంచి సాంబ్రాణి ధూపంబు కదలిపదశర్కరలు, అవసరంబుయిచ్చిరి పాయసంబూరెలు, నైవేద్యమిచ్చిరి శిరసంతతులతోను, సిద్ధముగా నుందురు.

తులసి గోవిందనామములు

2

సంపూర్ణము

రా మ మా న స పూ జ

రాగద్వేషామూలుమాని రామునిగొలుచువారె బాగుమీర వైకుంఠపదవిపొందేరు కామక్రోధాలోభా మోహాములు కడకుజిమ్మారె శ్యామాసుందరమణులు నారామునిః ప్రేమాదులునారె చతుర్మ్రధ్యా మూసజిక్కించితాశాయకేమనసా పరమాత్ముడయిన రామునిదలచ ముక్తిబొందేరు మరవకుమీయెప్పుడు రామనామనుంత్రిము స్థిరముగా నీవుచేయ పదవిపొందెదవూ అందమయిన హృదయకమలమందున రాముని సుందరమయిన నీలమేఘశ్యామల రామునీ మీగాల్లు నీలంపు తామరలు మించుమణులూ రంగుమీరినదొంతకాళ్లె రాముని జఘనాలు కమలమేనాభియందు సింహామధ్యామునిర్మలమయిన వక్షస్థలము విజయరామునికి గండస్థలముముద్దుచక్కని గళశంఖామునిండు చందురునిమేలు మోము కెంపువదనము బాలచంద్రునిప్రభలుబోలుల లాటపంక్తియు నీలామూలుబోలుకురులు బాలరామునికి పాదామూలయందునుండు పాతాళలోకము పాదగర్భమునందెర జాతాళము పరమాత్మునితిన్నెరందు సప్తాతాళము హరికిజానులయందునుండు నూర్ధ్వలోకము హరిమీజంఘలయందు నాసత్యలోకము హరిమీహృదయమందు అంతావృక్షము దేవదేవ మీదివ్యదేహామందూన భావించిచూచి తేనుపరబ్రహ్మము భరతుడు ముత్యాలగొడుగు పట్టి కొలువాగ సరస సౌమిత్రివిల్లుశరములూంగాగ ప్రీతితోశత్రుఘ్నుడుసురటీవిసరసీతాదేవి రామునీతొడలపైనీ చెలగగహనుమంతుడు రామునిపాదభక్తి వొత్తగ శౌనకాదిమునులు రామునిసన్నుతిశాయంగ తుంబురూడు నారదూడు గానముశాయంగ రంభవూర్వశిమేనకాదులు నాట్యమాడంగ అక్షయమైనదీపారాధన పక్షీవాహానుకు లక్ష్మిదేవివచ్చి అర్ఘ్యవుదక మియ్యంగ

పంచపాత్రతోను పంచామృతములు బ్రహ్మవచ్చి శ్రీరామునభిషేకం చెయ్యగాక్షీరాదధిమధుఘృతశర్కర అభిషేకంచేయుదురు గంధకస్తూరి కర్పూరపన్నీట జలకంబుసేయుదురు దివ్యవస్త్రాలపుడు దెచ్చిరాముని తలనొత్తిరి నవ్వుమోము కస్తూరినామంనాతులుయుంచిరి కనకాపీతాం బ్రంగట్టికౌసల్యరామునికి జనకజకోటి మన్మథతేజోరామునికి బ్రహ్మ బ్రహ్మపంపినవైజయంతివనమాలికవేస్తురామునికి సమ్మతిగాఆణిముత్యాల సరులురాముని ప్రాకటముగ రత్నకిరీటం పట్టాభిరామునికి మకరకుండల ములకాంతిమణులు రామునికిముద్దులుగుల్కు కరములకు ముత్యాల పోగులూ అద్దంపుచెక్కిళ్ళుగలవు అయోధ్యరాములకు సంపెంగమొగ్గ తీరు అందపునాగకము కలువరేకులబోలువాని నేత్రపంక్తియు మెంచిన సింగినీవిల్లుకన్బొమలు నవరత్న హేమసింహాసనంబు రామునికి ముత్యాలమేనుచంద్ర మోహనరాముని నవరత్నసింహాసనం మీద కూర్చుండిరి దశదిక్కులందు. దేవదుందుభులుమ్రోయ సీతారాముల పైని కురిసెపుష్పవర్షాలు వారిజమ్ముల రాముని పాదం పూజింతు మల్లెపూవుల నారాయణు నఖములు పూజింతు పొన్నపూవులమాధవ రాముని పూర్వ్వాలు పూజింతు గన్నెరుపూవులు గోవింద రామునికి జంఘులు పూజింతుమొగలీపూవుల విష్ణురాముని పిరుదులు పూజింతు రామమానసపూజ భువిలోరమణులు పాడినా కామితార్థమ లిచ్చి బ్రోచుకౌసల్యతనయుడు॥

రామమానసపూజ

సంపూర్ణము

ప్రయాగధవళం (వేదాంతము)

గ్రక్కున ప్రయాగపట్నం కాంచిరిహర్షములో నా చక్కగసాగి దండప్రణామంబులు సమర్పించి పెక్కుజన్మములు యెత్తి యెక్కువైన భాగ్యములు చక్కని భాగీరథితల్లినిసేబొడగంటి జన్మపావనమాయెను భాగీరథీ దర్శించిన మాత్రము అక్షయంబగు పుణ్యములు అమరపతి మార్గొసగూ కంటిని త్రివేణిభాగీరథీకంటిని సరస్వతి యమునా కంటిని బిందు, మాధవుల కన్నులాపండువుగాను కంటిని భాగీరథివైభవములు వైకుంఠములోనా పసుపుకుంకుమకాటుక పరిమళద్రవ్యములూ పద్మాక్షులు పూజింతురు భాగీరథిదేవమ్మ మాసామ్ములు చీరలు రవికలు ఘుమ్మను గంధపుష్పములూ కొమ్మాదికి కానరసుమ్మి భాగీరథమ్మ గైకొమ్మా మేలైన భూషణములు పాడితో ధరియించి మోక్షమయిన త్రివేణినాదమ్ములుసేవించి కాళిందునమర్దనమిడకడుతీర్థములో యనుచూ కమలాక్షుడుజేసెను దశాశ్వమేధయాగములు అహో యీకొలనుకు పడమర దక్షిణాంబుదనుచూ అలివేణులుగూడుకునీ అందరు కదలుచునూ సుదతికి తూర్పుదిక్కున కాశీపట్నం అనగా పణతికి పడమర దిక్కున ప్రియాగపట్నం అనగా తరుణికి దక్షిణదిక్కున రామేశ్వర పట్నంఅనగా యువిదకు ఉత్తరదిక్కున కాశీపట్నంబుగా అవి నాలుగు పట్నంబులు అమరించెను కనులజూడు ప్రేమదమ్మనేతెంచి ప్రయాగ స్నానంజేసి నీమము చనుదెంచిరి భాగీరథిస్నానమునకూ మందరగిరి ధరను గొనియాడుచు మహాదేవులబొగడుచునూ పొందుగ దివ్యవిమానమందుకొని హర్షంబులతో నూ, అందములు పల్లకీలు అందమైనరథములనూపొందుగకొల్లరిబల్లసందడితో నడువగనూ అశ్వములు గజములు అమరిన లొటిపిటలూ విశ్వమ్మలో చనుదెంచిరి రయమ్ముగ కాశికిది కాశీపట్నం నాలోస్థిరముగ ప్రవేశించి గంగాస్నానంజేసి గాశీపతిని మణికర్ణికస్నానంజేసి, మంగళగౌరుని పూజించి విశ్వానాథుని సేవించి నిండినవేడ్కతో గణపతిపూజించి భాగీరథినడుమను అందముగల హరిశ్చంద్రస్థంభంగట్టి పాపమ్ములు బాయవలెనని పంచకోశందిరిగితినిముక్తి మండపంయెక్కి త్రిమూర్తుల కెదురుగనిలిచే సక్తులుజల్లుచు ప్రజలు నరగున గయకేతెంచి వటవృక్షముదర్శించి, వటపోజనములు పెట్టి వైతరుణి

గోదానం వైభవముసేయుచునూ, వేదమంత్రములతోను, అర్ఘ్యపాద
పీఠొప్పబెట్టి యారాధనజేసి, గదాధరుసేవించికదలిరి, జగన్నాథముకు
దర్శించిరి పురుషోత్తము, రాజోజగన్నాథనుచూ మురియుచు తమ
కావళ్లూమూపులకిబెట్టుకొని, గోవిందునిబాడుచుకదలిరి గోదావరిదరి
గోదావరిస్నానంజేసి, యుదకంకొప్పెర్లనుబట్టి గోదానంబులు భూదా
నంబులు కొమరొప్పగజేసి సప్తసాగరంబులకు సరళతోడజేరి స్నాన
మ్ములుజేసి సిద్ధులమఠములచిత్రముజూచి, సిద్ధంశైలాసంబని బుద్ధిని దల
పోయుచును, క్షేత్రపుపోష్యములుడీ నవనందులు సేవించే తిరుమల
కొండకు జని వెంకటేశునిజూచి, తిరువేరు తిరుమంజనములు, దేవాల
యములుజూచి, గాళాహస్తికిజని కాళహస్తి ఈశ్వరునిజూచి, కుంభ
కోణముకు తామేజని కుంభేశునిజూచి కావేరీతీరం జని స్నానంజేసి
కావేరి రంగని సేవించి రంజిల్లుచు రామేశ్వరముకు రభసములోజనిరీ,
దశరథరాముడు పోసగగ, కట్టిన సేతువలోనాధనుష్కోటిలో స్నానం
జేసి, సేతుమాధవుడు రామలింగనికి నామమంత్రములతోను గంగ
యుదకము అభిషేకముజేసి పిండివంటలు పేరిననేతులు పాయసాన్న
ములలో దండిగ రాజాన్నంబులు తమరంతా సమర్పింత్రూ జేజేశంకరు
వాశి ఓభవుకాణి యనివచ్చిరీ మధురాపురములకూ మధురాపురము
నకుజేరి మీనాక్షిని సేవించి, పొగడుచు యీశ్వరుని దరిశించే కాంచీ
పురమునకుజని యాకామాక్షమ్మనుజూచి శ్రీశైలంబునకుజని మల్లి
ఖార్జున భ్రమరాంబల పూజించి దక్షవాటికకుజని భీమేశ్వరుని మాణి
కాంబనుజూచి పీఠికాపురికిజనియూహ్వాదంగయ స్నానంబుచేసి కుక్కుటే
శ్వరుమాకుంతిమాధవుజూచి రామేశ్వరలక్ష్మికి నమస్కరించి బెజవాడ
కేగి కనకదుర్గతల్లినిసేవించి నవయాత్రలుపూర్తిజేసుకు మరలి సంతోష
ముగాను యిండ్లజేరి బంధువులు ప్రియులూ హితులూ గూడుకొని
కాలాభైరవుని సంతర్పణజేసి గంగాపూజచేసి బాజాభజంత్రిలు బాకా
జోళ్ళుతో గంగావినియోగంబుజేసి సుఖముగా నుండిరి సుందరాంగు
లేల బాయక యీపాటపాడిన యింతులనెల్లా పరమేశ్వరుడిచ్చును
కైవల్యపదవి సంతోషముతోనూ॥

6

సుబద్రిసారె

చిత్రంపుపాలకోళ్లు, రత్నబొంగడట్టూ అర్జునుదొండరెనే అపడక టింట్లో, నడుమనాలుగుగుడిశెలూ నవరత్నమేతాతలాపుదిక్కునా తాము రానేతాప్రి, కాళ్ళకడదిక్కునాకలమొండినే తాపట్టిమంచము పరుపు తెక్కెములుపెట్టినపాన్పుమీద పవళించె పద్మనాభూలు ఆకిదిగోపోకిది గొ అడకత్తెరేలసున్నంపుకామేల చుట్టియ్యనేలా అన్నపార్థుడు నవ్వి అతివకిట్లనెనూ పున్నమ్మునాడైనానుఅట్లువండుకుని అల్లుగారమ్మనిపిల్చిరె మీవాళ్లు కనుమునాడైనాను గారెలొండుకొనికాముడా రమ్మనిపిల్చిరె మీవాళ్లు మావాళ్లు పేదవాళ్లు మాకేమిగలదు పెట్టగల పెద్దింట పెళ్లాడితేను, అచ్చట ముచ్చట లన్నియు జరుగు అతివపల్కులు విని గుడ్లెర్రిజేసి, యడమమీసం దువ్వి పాంకోళ్లుమెట్టి పాంకోళ్ళతో తన్ని పక్కనానవ్వు గోలుగోలూమనిగోడపైకొరిగివంటిసామ్ములు దీసిరి భరణిలోనుంచి, మాసినబట్టకట్టి నుడుగులువిప్పి, మువ్వలా ముద్దునిన్ని, చంకబెట్టుకొని, గంటలాబాలున్ని చెట్టబట్టుకుని, వెళ్లెనుసుభద్రిఅన్న వాడలకు, వాకిళ్లవారన్న నిద్రిశయనించె, అంతఃపురిశున్ని వదినె మెదురుగావచ్చి, ఆడబిడ్డజూచి అతిజాలినొంది, నిద్రిబోతున్నావు నీల వర్ణుండ నీచెల్లెలు వచ్చింది నిద్రిలేవయ్యా, నాముద్దుచెల్లెలా యేమె సుభద్ర యేనుగులువుండంగ, గుర్రాలుండంగ, హోద్దాలువుండంగా పల్లకీలుండంగా,బంటులూవుండంగ,బానిసలుండంగ, కాలినడకలలోను వచ్చురిగనీవు,విడబడివచ్చుటకు పరిగడ్డమేమో పున్నమ్మునాడైనా బూరు లొండుకొని పుణ్యుండా రమ్మనిపిల్చిరే మీవాళ్లు అమావాస్యనాడైనా అట్లువండుకొని, అల్లుడారమ్మని పిల్చిరే మీవాళ్లు కనుమనాడైనాను గారులొండుకొని కాముడా రమ్మని పిల్చిరే మీవాళ్లు పుల్లవిరుపుల మాట లాదిపురుషుడూ నన్ను గుడ్లెర్రిగాజేసి పాదాలదన్ని హడలు చూపస్త్రిఅన్నమీకడకు చెల్లెలనువోదార్చి చేరంగాదీసి కంటతడిబెట్ట కుమీ కాంతకోనీవ్వా, దండెమునాడున్నా కొత్తచీరాలు యిదుగోనె

చెల్లెలా నీకు ఆభరణమ్ముల పెట్టెలోవున్నాయి పట్టుచీరాలు ॥యిచె॥ అని పాడేది, గూట్లోవున్నాని గుండుగిన్నెలూ ॥యిచె॥ అటుకమీద నున్నాయి అంచుబిందెలూ ॥యిచె॥ భరిణెలలో నున్నాయి పతకముల పేర్లు ॥యిచె॥ చిన్నింటిచిన్నవదినపోయివచ్చెదను, పోయిమీయత్తింట బుద్ధిగలిగినుండు, సావిట్లో వున్నాయి కావిడిపెట్టెలు ॥యిచె॥ రత్నాల కోళ్ళపట్టెమంచమ్ము ముత్యాల జాలారపచ్చాల దోమతెర ॥యిచె॥ వారంపుసొమ్ములు ఘ:దసమునసుండె ॥యిచె॥ లోపల మాభామాలు బానిసలుయుండగా ॥యిచె॥ అనుచు విష్ణువుయిచ్చి సతులకడ కంపె, పెదయింటిపెదవదినపోయివచ్చెదనుపోయి మీఅత్తింట బుద్ధికలిగుండు చిన్నింటిచిన్నవదిన పోయివచ్చెదను పోయిమీఅత్తింత బుద్ధికలిగుండు ముదిపెంపు ముద్దువదిన పోయివచ్చెదనూ పోయి కొడుకునుగని యెత్తు కొనిరమ్మి బుద్ధిగలబుద్ధివదెనా పోయివచ్చెదనూముద్దులా పుత్రికన్ని యెత్తుకొనిరమ్మి చిన్నారివదెనపోయి వచ్చెదను చిత్రాంగి బాలూని యెత్తుకొనిరమ్మి పొన్నారి మావదెనపోయివచ్చెదనూయిలూ విరుచుకు పొమ్ము రోముద్దుగుమ్మా యెండేధాన్యంబు యెత్తుకొని పొమ్మి వండి వంటకము యెత్తుకొనిపొమ్మి కాళ్ళమట్టెలజోడు దీసికొనిపొమ్మి కట్టు కొనుబట్టవకటీయుంచకుము అనిన గుజగుబలాడి యతివ దుఃఖించి అన్నరోవి-టిరా ఆలిమాటలను కొన్ని బానిసయుంటె కొడువేమి మనకూ మనఅమ్మకొన్నాది మాయమంధరము "పదవేవో సుభద్రా బంపివత్తును పల్లకియెక్కించి బరమాత్ముడపుడూ, నవరత్నాభరణాలు పట్టెమంచములు ఆవులూ అశ్వాలూమేలందాములు కాసాలు బాని సలుకలిపియన్నియును కానుకలుగాయిచ్చి కమలాక్షుడంపె సిరిసంప దలు గలిగి స్థిరముసుండు అర్జునుడు సుభద్రా యెలిమిలోనుండె ధరణి లోగల యట్టి దంపతూలంత పాటపాడినవిన్న బ్రబలులయియుండు॥

సుభద్రసారె సంపూర్ణము.

పేపరుసప్లయి బై పార్టీ. ఇ. జి. నెం. 94.

గ్రామసేవాప్రెస్, రాజమండ్రి, కా. 2500 లు. ఇ. జి. నెం 106

శ్రీ ర స్తు.

స్త్రీలు పాడుకొనుట కుపయుక్తమగునటుల

గంగాగౌరీసంవాదము

స్టాకిస్టు :

యన్. అప్పలస్వామి అండ్ సన్సు,

బుక్సెల్లర్సు, అండ్ పబ్లిషర్సు రాజమండ్రి.

1947

వెల రు 0—1—0

శ్రీ ర స్తు.

శ్రీరామచంద్రాయనమః

గంగా గౌరీ సంవాదము

శివశరణు మాంపాహి శివశరణుసోమా _ శివశరణు మనపాల శివునకుశరణు॥ గురుశరణుమాంపాహి గురుశరణుసోమా_ గురుశరణు మనపాలి గురువులకు శరణు॥ హరిశరణమాంపాహి హరిశరణుసోమా హరిశరణు మనపాలి హరులకు శరణు॥ యెక్కెను గౌరమ్మ ఎలనంది మీాద_ కోసెను పూలన్ని కొమ్మ విరువకను॥ ముడిచెను ఆపూలు ముందుగాతాను_ ముడువ మిగిలిన పూలు పళ్లేరమునుంచి॥ పంపెను గవరమ్మ గంగ మేడలను _ వాడిన పూబంపిన వనిత యెవరమ్మా వడలిన పూబంపిన వనిత యెవరమ్మా_ చాలకుంటేతన్ను సరికొల్ల లాడు॥ సరికొల్లలాడను సరిదానవటవే_ సరిదాన్నికాకుంటే శివుడేల దెచ్చు॥ శివుడేలదెచ్చును జగమేల మెచ్చు - శివుడికి చిన్నాలిని నీకు చెల్లెలను॥ తన్నెను తన సవతి గుండెల్లుపగుల _ అక్కమీా పాదాల రాలినమన్ను॥ సందుల్నిగట్టిస్తు గొందెల్నిగడుదు - కొడుకు వీరన్నకు కోటగట్టిస్తు॥ కోడలకు బద్రాద్రికి మేడకట్టిస్తు _ బసవన్నబసకునే పంచటరుగేస్తు॥ శివునికిశివపూజ గద్దిగట్టిస్తు _ నీకు నాకు అసగ సరి గద్దెకడుదు॥ సరిగద్దెకట్టను సరిదానవటవే _ సరిదాన్నిగాకుంటె శివు డేల దెచ్చు॥ శివుడేలదెచ్చును జగమేలమెచ్చు _ శివుడికి చిన్నాలిని నీకు చెల్లెలను॥ తొప్పేను తనసవతి పళ్లన్నిరాల _ అక్క మీాపాదాల రాలినపళ్లు _ కూర్చుండియేరిస్తు గుండుగంపలను - నిలుచుండియేరిస్తు నిలువుగంపలను- పరుండియేరిస్తు వకటయినలేక _ పిన్నలకు పెద్దలకు పెద్దలకునీవు పంచిపెడితె _ పసిపుత్రబాలాది నేపంచిపెడుదు॥ _ సమ ముగ పంచిపెట్టనీవు సరిదానవటవే - సరిదాన్ని గాకుంటే శివుడేల

దెచ్చు శివుడేలదెచ్చును జగమేలమెచ్చు - శివునికి చిన్నాలిని నీకు చెల్లెలను - అనిపలికి గంగమ్మ జనెనుమేడలకు॥ అంతట గవరమ్మకు చెంగుతామాసె॥ ఉదకాలజాడలు కానరావాయె॥ తనకొడుకువీరన్నను గ్రక్కునాబిలిచి॥ రావోయి వీరన్నా రాజశేఖరుడా॥ వయసు గలిగి వర్ధిల్లు వీరన్న-ఉదకాలజాడలు కానరావాయె॥ ఉదకాలజాడలుచూచి రా కొడుకా - ఇటుబోయి వీరన్న ఆకొలనుజూచె॥ ఆకొలనువుదకాలు దాచింది గంగ - ఇటుబోయి వీరన్న ఈకొలనుజూచె। యీకొలను నీరంత దాచింద గంగ - చిలుకసముద్రమునుజూడ చిన్నమెత్తులేవు॥ పాలసముద్రం జూడ పాతికెత్తులేవు - ఎచ్చట తిరిగినా వుదకంబులేదు॥ వీభూదిగుండాన యింకిపోయినవి - మల్లయ్యగుండాన్ని మరిగిపోయినవి సవతులగుండాన చట్టుపోయినవి - వెళ్లెను వీరన్న గంగ మేడలకు- ఉదకాలజాడలు కానరావాయె - దక్ష మేడలదాక పోయిరాకొడుకా। పోయినే దక్షునిలో యేమందునమ్మా - దయపుట్ట జెప్పరా మీా తాత తోను॥ అయిదుదినములబట్టి స్నానమ్ము లేదు - ఆరుదినములనుంచి శివపూజలేదు - శివపూజమాతల్లి చేసుకొనలేదు - ఉదకాలుజాడలు కానరావాయె - ఉదకాలజాడలు మిమ్మడుగమనెను - ఆమాట విని తల్లి వీరన్న అపుడు - బల్లెంపు శూలంబు పల్లెతాయొకటి- రాక్షసుల మర్ధింపరమ్యంబుచేత॥ బయల్వెడలె వీరన్న - సంతాపమునను - గుజ్జ మామిడిదాటి గులివెాదదాటి॥ కొమరుగా వీరభద్రుండు గుండెకదల వెళ్లెను వీరన్న దక్షమేడలకు - ఎన్నడునామేడ యెరుగవుతండ్రి ఏమి పనికొస్తివి నీవువీరన్న అయిదుదినములబట్టిస్నానంబులేదు ఆరుదినముల నుంచి శివపూజలేదు- శివపూజమాతల్లి చేసుకోలేదు. ఉదకాలజాడలు కానరావాయె - ఉదకాలజాడలు మిమ్మడుగమనెను యిటుబోయి దక్షుడు యాకొలను జూచి - యాకొలనువుదకాలు దాచింది గంగ- అటుబోయి దరుడు యాకొలనుజూచె - ఆకొలనువుదకాలు దాచింది

గంగ గంగకు సర్వాధికార మెపరిచ్చినారు చిలుకసముద్రములోను చిన్న మెత్తు లేవు- పాలసముద్రములోను పాతికెత్తు లేవు॥ పీభూదిగుండాన యింకిపోయినవి - మల్లెయ్యగుండాన్న మరిగిపోయినవి పవతులగుండాన చుట్టుపోయినవి - కాసికావడికట్టుకాసి కేపంపె కాశిలోవుదకాలు కళ్ళ బడవాయె - గంగకావడి గట్టుగంగకె బంపె.. గంగలోవుదకాలు కానరావాయె పట్టించు పదివేలు పాలకావిళ్ళు కట్టించు పదివేల నేతి కావిళ్లు పాలకావిళ్ళొచ్చి పందిళ్ళదిగెను నేతికావిళ్ళొచ్చి మేడల్లదిగెను పాలతోనే గౌరి స్నానంబుజేసె నేతితో గౌరి శివపూజజేసె జీమలు దోమలు చెడకుట్టపాగె గండుచీమలు మేను చెండుతునుండె పంచవటి దాక పోయిరా కొమకా పోయినే శివుణ్ని యేమనుగనమ్మా అయిదు దినములనుంచి స్నానమ్ము లేదు ఆరుదినములనుంచి శివపూజలేదు శివ పూజమాతల్లి చేసుకోలేదు వుదకాలజాడలు కానరాదాయె ఉదకాల జాడలు మిమ్మడుగనేను బల్లెంబుశూలంబు పల్లెత్రాడొకటి రాక్షసుల మర్ధింప రమ్యంబుచేత గుట్టుమామిడిదాటి గురివిందదాటి కొమరుగా వీరభద్రుడిగుండెలు కదుల.. వెళ్లెను వీరన్న తండ్రిమేడలకు యెన్నడు నామేడ యెరుగవు తండ్రీ యేమిపనికొస్తివి నీవు వీరన్న నీమంచిగుణములు నేచెప్పుచుందు కూర్చుండు వీరన్న కూర్చుండవయ్యా శరణాస్త్రి మాతల్లి శివశరణు మీకు అయిదుదినములనుంచీ స్నానంబులేదు ఆరుదినముల నుంచి శివపూజలేదు శివపూజ మాతల్లి చేసుకోలేదు ఉదకాల జాడలు కానరావాయె వుదకాలజాడలు మిమ్మడుగమనెను మీఅమ్మ తక్కువేమి నాయొక్కవేమి పుట్టించ గిట్టించ శివుడు కర్తగును నోచిననోములకు గౌరి తాకర్త్రు యేప్రొద్దుగంగతో యెదురువాదంబు కూడదనిచెప్పవిమా ఆగౌరితోను యీప్రొద్దుగంగకు తాత్రమొక్క మనుమ గంగసమ్మతిచేత ఘనఉదక మొచ్చు నదులన్ని నిధులయి నిండుండునయ్యా స్నానపానమ్ములు సకల జపములు నీరుంచె

నెర వేర నెలమివీరన్న మీాతల్లిస్నానంబు అటుచేయవచ్చు। అనిచెప్ప వీరన్నతల్లి మేడలకు । చనిదెల్పి నీచక్క ప్రవమంబుగాను మీాఅమ్మ తక్కువేమి నాయెక్కువేమి । పుట్టించ గిట్టించ శివుడు కర్తగును ఆయుస్సు పోయుటకు బ్రహ్మకర్తగును । అందరి రక్షింప విష్ణుకర్త నెను । నోచినానోములకు గౌరియేకర్త । ఆనీళ్ళజాడకు గంగతోకర్త యేపొద్దుగంగతో యెదురుకయ్యమ్ము । యేపొద్దుగంగతో యెదురు వాదము । కూడదని చెప్పుమీా గౌరితోన । యిప్పొద్దు గంగకు తా మొక్కమనుమీా । గంగసమ్మతిచేత ఘనఉదక మొచ్చూ నదులన్ని నిధులన్ని నిండుండునయ్యా । స్నానపానమ్ములు సకల జపములును నీకుంటె నెర వేరు నెల్లవీరన్నా । నీతల్లి స్నానమ్ము అటుచేయవచ్చు అని చెప్పుమని చెప్పెనమ్మరోయనగ । ఆపలుకులువిని అంబతానుతు తో కంటనీరుంచి కఠినంబుగాను నీచదానింటికి కొడుకా । పోయేను జాలారిదానితో పొత్తేలమనకు । నీవైనపోయిరాముద్దువీరన్న వెళ్ళెను వీరన్న గంగమేడలకు । యెన్నడు నామేడ యెరుగవుతండ్రి ఏమిపని కొస్తివీ నీవువీరన్న । అనిపల్కె వీరన్న గంగతోజెప్పె । అయిదుదిన ములనుంచి స్నానంబులేదే । ఆరుదినములనుంచి శివపూజలేదు । శివ పూజ మాతల్లి చేసుకోలేదు । ఉదకాలజాడలూ కానరావామె।ఉద కాలుజాడలు నిన్నడగమనెను । మీాఅమ్మ తక్కువేమి నాయెక్కు వేమి ! ఆమెకంటె ఘనత నాయ దుః ద్దా । ఉదకాలజాడలు నేనెరుగ ననెను । ఆమాట వీరన్న విని మండిపడుతు । తలపగులగొట్టెను చంపి వేసేను । యమభటులకు నిన్ను వప్పగించేను । యమదండన నిన్ను చ్వాలజేతును వద్దు వద్దు వీరన్న వాదమ్మునాతో । పోవోయి వీరన్న పొరకమ్మమాని । వచ్చెనువీరన్న తల్లిమేడలకు । నేమని చెప్పెరా మెలిమి గంగమ్మ । మీాఅమ్మ తక్కువేమి నాయెక్కువేమి । ఆమె కంటె ఘనత నాయందుకద్దా । ఉదకాలజాడలు నేనెరుగననెను । ఆ

మాటవిని ఉమాదేవి దిగులంది । యెందుకీవైరమ్మ యేమిపాపమ్మ ।
దైవవిధిగడుపను తరమె యెవరిక శివునికి । చిన్నారి శిరిసెక్కగనుక ।
ముచ్చట్లు మురియుచు ముదిత కూర్చుండి । అవి తాను తలపో
తా పయనమాయె । ముందరను వీరన్న వెనుక గణపన్న । యిద్దరి
నడుమను గౌరి తానడచె । గవరప్ప రాకాలు గంగప్ప జూచి ।
వంచన చేయుటకు వంచన తాదలంచి । పచ్చిచాపలుదెచ్చి పందిళ్ళు
వేసె । పండుటాకులుదెచ్చి తోరణాలు గుచ్చి । పెద్దచాపలు పంచ
రుగులుగట్టె । కప్ప జచ్చినసీళ్లు కళ్ళాపుజల్లె । చేప జచ్చిన నీళ్ళు
చెయ్య తాగడిగె । యెన్నడు నామేడ యెరుగవూ అప్ప ।
ఏమి పనికొస్తివి నీవుగవరప్ప । ఆమాటలు విని హరురాణి జెప్పె
ఐదుదినములబట్టి స్నానములేదు । ఆరుదినముః నుంచి శివపూజలేదు ।
శివపూజ అయినాను చేసుకోలేదు । ఉదకాలుజాడలు కానరావాయె ।
ఉదకాలజాడలు సెప్పవేగంగమ్మ । ఉదకాల జాడలు నేనెరుగననెన ।
నాకొడుకు వీరన్న నీకిస్తుగాని । ఉదకాలు జాడలు చెప్పవే గంగ । నీ
కొడుకు వీరన్న నాకొడుకుగాడ । ఉదకాల జాడలు నేనెఱుగనక్కా ।
నాకోడలు భద్రగిరిని నీకిస్తుగాని । ఉదకాల జాడలు చెప్పవేగంగ ।
నీకోడలు భద్రగిరి నాకోడలుగాదా । ఉదకాలజాడలు నేనెరుగః నెను
నాకున్న రవికెలు నీకిస్తుగాని । ఉదకాల జాడలు చెప్పవే గంగా ।
నీకున్న రవికెలు నాకునూ లేవా । ఉదకాల జాడలు నేనెరుగన నెను ।
నాకున్న చీరెలు నీకిస్తుగాని । ఉదకాల జాడలు చెప్పవే గంగా ।
నీకున్న చీరలు నాకునూ లేవా । ఉదకాల జాడలు నేనెరుగననెను ।
నాకున్న సొమ్ములూ నీకిస్తుగాని । ఉదకాల జాడలు చెప్పవేగంగా ।
నీకున్న సొమ్ములూ నాకునూ లేవా । ఉదకాల జాడలు నేనెరుగ
ననెను । నాపొక్క శివుణ్ణి నీకిస్తుగాని । ఉదకాలు జాడల చెప్పవే
గంగా । యిప్పుడన్నా మాట తప్పకుమిలక్కా । యీమాటకు సాక్షి

యెవరి నీబలికె। భూమిఆకాశమ్ము అవిరెండుసాక్షి। మద్దులుమారెళ్లు అవిరెండుసాక్షి। సకలదేవతలు వారెల్లసాక్షి। అనుచుసంతోషించి గంగపురానూ। గుప్పుగుప్పున గంగ వుప్పొంగుచును। యేరులన్నీ చాలాయేకమయినిండ। గౌరీధ్యానమ్ము జేసి శివపూజజేసి।శివుడొచ్చు రాకలుగౌరీతాజూచి। ఘుడియ్యగక్కున బెట్టె గవరమ్మతాను। భోరున తలుపెయ్య యేలాయెనక్క। భూమియాకాశమ్ము వారైరిసాక్షి। మద్దులూ మారెల్లు అవిరెండుసాక్షి। సకలమైన దేవతలు వారెల్ల సాక్షి। యీశ్వరా గవరప్ప యిచ్చెన నిన్ను అనిచెప్ప శివుడపుడు అందరినిబిలిచి। సాక్ష్య బుచ్చుకొని సకియగౌరితో। మీకిద్దరకు కలహంబునద్దని। పలుక వారంత సఖ్యులై పొరలుచుండిరి.

సవతుల కయ్యము

వడ్లుదంచినబియ్యం నీవు పుచ్చుకొంటె। పుత్తపూకాకేల యీవాదులాట॥ చల్లచేసినవెన్న నీవుంచుకుంటె। చల్లనీళ్ళా కేల యీ వాదులాట॥ పీడేంబుజేసినకల్మి నీవుంచుకుంటె। వట్టిపిప్పీ కేల యీ వాదులాట॥ పట్టెమంచంపరపు నీవుంచుకుంటె। నులకకుక్కి కేల యీ వాదులాట॥ వకుసుబ్రాయమెల్ల నీవుంచుకుంటె। వార్ధక్యమునకా యీవాదులాట॥ పశ్పరుగదమ్మ ఉప్పొక్కగుచియు। యీలాగు వాదమ్ముసవతులుజేయు॥ యిద్దరిని వోదార్చలేక నేశివుడూ। శిరస్సున జాలారిగంగ నేవుంచి। తొడలవయి పార్వతీదేవి నేవుంచి। వెళ్ళెను ఆ శివుడు కైవల్యగిరికి శివుకు కథలు యెవ్వరుపాడినా విన్నా। యిష్టార్థ ఫలసిద్ధి యింవుగాగల్గు॥ మోక్షసిద్ధియుగల్గు ముక్తియుగల్గు।ధనధాన్య సమృద్ధి చాలగాగలిగుండు। సర్వేశు చరణారవిందములేగలుగు॥

సమాప్తము.

పేపరుసప్లయి బై పార్టీ. ఇ. జి. నెం. 91
గాంధీసేవాప్రెస్, రాజమండ్రి. కా. 5000 లం. ఇ. జి. నెం 106

7

ప్రకటన

మావద్ద స్త్రీల కుపయోగములైన పాటలు, కథలు, చరిత్రలు మొదలయిన అనేకరకముల పుస్తకములుదొరకును. 24 పుస్తకములు కలిసి బయిండు చేయించినవి హాజరులో అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.

1 కుశలవుల కుచ్చలచరిత్ర
2 కుశలవుల యుద్ధము
3 కుశలాయకము
4 లంకాయాగము
5 శాంతగోవిందనామములు
6 పెండ్లిగోవిందనామములు
7 అడవిగోవిందనామములు
8 తులసిపూజాకల్పము
9 పారుజాతపల్లవి
10 శ్రీకృష్ణజననము లాలిపాట
11 మేలుకొలుపు
12 వరహావతారచరిత్ర
13 నూతన మేలుకొలుపులు
14 నలుగుపాటలు
15 ఊర్మిళాదేవినిద్ర
16 రుక్మిణీదేవి ముచ్చట్లు
17 సీతాకళ్యాణము
18 నూతన వేడుకపాటలు కృష్ణజననం
19 సీతసమర్త
20 అప్పగింతలపాటలు
21 ధర్మరాజు జూదము
22 ధర్మాంగదచరిత్ర పాముపాట
23 మంగళహారతులు
24 వరదరాజుపెండ్లి
25 చిలుకముగ్గులపాట
26 సత్యభామ సరసము
27 సవతుల కయ్యము
28 రాములవారి అలుకపాట
29 రుక్మిణీ సీమంతము
30 సీత అగ్నిప్రవేశము

శ్రీకృష్ణునిజననము, కంస సంహారము అను "కస్తూరిరంగరంగా యను పాట వరుసగా రామాయణసంగ్రహము భక్తిరసముగా వ్రాయించి అచ్చువేయించి యున్నాము.

యస్. అప్పలస్వామి అండు సన్సు,

బుక్ సెల్లర్సు, రాజమండ్రి.

శ్రీరస్తు

స్త్రీలుపాడుకొనుటకుపయుపయుక్తమగు

సీతసమర్త

పబ్లిషర్సు:

రౌతు బుక్ డిపో,

బుక్ సెల్లర్సు అండ్ పబ్లిషర్సు,

రాజమండ్రి.

1947

వెల రు 0—1—0

శ్రీ ర స్తు.

సీత సమర్త

వీరరసమ్మున శివవిల్లు ఆరూఢిగఖండించీ వేడుకతో వైదేహిని బెండ్లాడివచ్చెనె రామచంద్రా, అప్పుడుదశరథరాజుతప్పక జనకుని జూచీ.ఇప్పుడుమీపుత్రికనూమాయింటికిపంపగవలెనురామతో రాజ్యముచేయుమనిసీతకుముత్యపుతలంబ్రాలూ, తావికివడిబియ్యములు, పేనుతో నిడిరంతటను రాజభూషణమ్ములుబెట్టివాణెపుతో డుగులుదొడిగిరమణిరో రామునిచిత్తము రానడు వెమాయమ్మ అత్తలమామలసేవా భక్తితో సేయవెతల్లీ, పతియేకాంతము జెప్పిన పలుకకుయెవ్వరుతోను, పతినీపాటిదైవము మదియెప్పుడుగాదలచూ, ఓవదినరో మాపడుచు వాఃకీ కోడలుసుమీమ్మా, భావించేలుకోమీమ్మా బాలరో నాక బాలనెను- పిలిచి భోజనములకూ పెట్టీనగానొల్లదుసుమీమ్మా వలదని యెరుగదెయో అమ్మా ఓవదినరో మాబాలా ఓరుపుగలనాతల్లి ఒప్పులకుప్ప వెనీవు, నల్లకొండరో, పోయిరావే నన్నుగన్నతల్లనెను; ఆడపడుచనీ పంపకున్నా ఆడుకుందురేయిజనులు, పాటిగాదుమాతల్లిపసిడిబొమ్మరో వినవే, అనచునుబుద్ధులుచెప్పిఅంపదలచెకూతుర్నీ వెన్నెలపూబోణిరో ఎన్నడుచూడగగలనే, ముమ్మారుమాయిల్లుజూచీ వెళ్ళుమునాతల్లి, కన్నులజలములునింపుతుకన్నతల్లియు తాబంపే రామునిసతితో నప్పుడురత్నపుపల్లకినినెక్కే,కురిసెనుపువ్వులవానా మ్రోసెనుసురదుందుభులూ, ఆడిరఅచ్చరస్త్రీలు, పాడిరిభాగోతులునూ, కదలిరికాల్బలముతో వెనుబడరథములునడువా,ఊదిరినాగస్వరములుచేసిరిఆశీర్వాదములు, ఎదురుగపరశురామునివిల్లుఒకశరమునఖండించీ; చెదరకుండారాదీసెనుశౌర్యవంతుడెరామచంద్రా, అతన్నిపుణ్యాలోకానికీ పోకుండమవకశరమూ-

నీతిమార్గమ్మున వేసిన నీతివంతుడో రామచంద్రా సీతగూడ యోధ్యలోకీర్తిపొగడగసాగే పెరుగుచు నైఖరినొప్పుతు పరిమళించెనే రామచంద్రా, కోమలిభుజియించిలేచి తాంబూలమ్ములు కొయుచూ జోడుకూడియాడగనొక చేడియగని రామచంద్రా, సీతగట్టినా పైరిపటూ, చీరజూచినీకడు చెలులు, అచ్యుతులసీతసమర్త ఆడియున్న దే రామచంద్రా, అత్తయువిని కౌసల్యాతత్తరించి కడువచ్చి బిత్తరిచీరిటు చూపమని అత్తడిగెను కోడల్నీ, అత్తడిగిన భయమునను బిత్తరిచిరునవ్వుల, ముద్దియశరనటువంచుకు గొద్దిగ చీరటుజూసే, కడు వేడ్కను కౌసల్యాఘనముగవిప్రులబిలచి, తగుగ దైలుబెట్టించి తాంబూలమిచ్చెనే రామచంద్రా శ్రీరాముపట్టపుదేవీ శుభముగ సమర్తలాడిందీ వేళజూపిచెప్పుడీ ఇది వేడుకకాయగవలె రామచంద్రా అప్పుడుపంచాగమ్ములువిప్పిజూచిమూనులెల్లా, మంచిహస్త నక్షత్రిమువంచమిసోమవారమ్మూ యెంతమంచిదైనాభిజితుమంచి ముహూర్తమే రామచంద్రా పరమపతివ్రితయయియుండును పలువురుపుత్రిలనుగను నూట్ను పురాణయి రాజ్యము పాలింపును రామచంద్రా కడు వేడుక నల్యాప్రేమతో చెలులను బిలచి పేరంటాండ్రను బిలువుమని వేడుక జేయవలె రామచంద్రా పసుపునలచి సీతకునూ బంగరుపట్టుచీరగట్టీ చేడెకు చంద్రికావి రవీకెదొడిగిరి రామచంద్రా కాటుక కస్తురితిలకము, కాంతకుసూటిగ తీర్చి చాయగలా బంగారపు నెలతకు అద్దముజూపి నాల్గుదిక్కులా మాణిక్యపుదీపమ్ములు వెలుగమంచి, పువ్వులబంతులుజుట్టిరి పొలుపుగ జానకికపుడూ పాడుచుదంచిరిచిమ్మిలిపంకజాక్షి జానకిమంచినవరత్న పురోళ్లుఎంచగలపసిడిరోళ్లనఖియులు బాడుచుచిమ్మిలిదంచిరి వేడ్కతో రామచంద్రా॥

సువ్విపాట. సువ్విపాలు

సువ్విరామచంద్రి సువ్విసువ్వి కీర్తిసాంద్ర సువ్విసువ్వి సీతమ్మా మాకుశుభములిమ్మా సువ్విసువ్విలాలీ॥ సృష్టిలోను సీతమ్మసమర్తకొట్నాలుదంచ వేడ్కతో పేరంటాండ్రు వేగవచ్చిరీ, సు॥ సువ్విరామచంద్ర

శుభమునిమ్మా॥ పసిడీరోకళ్ళుబట్టి పద్మముఖులు సువ్వి దంచ, కనులపం
డువాయె కౌసల్యకప్పుడూ సువ్వి రామచంద్ర సువ్వి సువ్వి కీర్తిసాంద్ర
సువ్వి సువ్వి సీతమ్మ మాకు శుభములిమ్మా॥ ఘల్లుఘల్లుమనుచు వాస్త
కంకణమ్ములూ గదల, గొబ్బరిబెల్లము కోరిదంచిరీ॥ సువ్వి రామచం
ద్ర సువ్వి సువ్వి కీర్తి సాంద్ర సువ్వి సువ్వి సీతమ్మ మాకు శుభములిమ్మా॥
నువ్వులా పప్పుదంచి నూటికీ పంచిబెట్ట, ఘనముగా పేరంటాండ్రు కలిసి
దంచిరీ॥ సువ్వి రామచంద్రి సువ్వి సువ్వి కీర్తి సాంద్రి సువ్వి సువ్వి సీతమ్మ
మాకు శుభములిమ్మా॥ సువ్వి సువ్వ లాలీ॥

చిమ్మిలి పళ్ళెములలో సమ్మతిగా దోడ్కొనీ, ఇమ్మగ నుండలు
చేయుచు కొమ్మలు తబుకుల నింపి, కౌసల్యప్పుడు వచ్చి కాంతులనందరి బి
లచీ బంగరు తబుకులతోనూ పంచిపెట్టించెను తాను, పిండివంటలు పుల
గమ్ములు పాయసమ్ముల చేతులతో, నొప్పగ పెరుగుల నేతుల వాలలాడి
రామచంద్రా, మూడవదినమున సమర్తావే కలన్నీ జేసి, చేడెకు నాల్గవ
నాడూ జలకమార్చిరే రామచంద్రా, శుభగుణములుగల జానకీ, అతి
మానవతి సమర్తలాడింది, తగుదాడెను వైభోగము, జగము మెచ్చగ
కౌసల్యా, సుదతి శుభవారమ్మున, శుభ యోగపు కరణమ్మునా, సుద
తికి శుభలగ్నమున శోభన సుముహూర్తమె రామచంద్రా ఏడువిలువులా
కనవపు మేడలు శృంగారించీ, వట్టివేళ్ళ పూసువులూ, విభవముతో వర
పించీ అచ్చని పట్టూదుప్పటి పానుపు పైపరపించీ అచ్చమల్లెలూ జాజులు
పానుపు పైపరపించీ, అత్తరుపన్నీరు మొదలగు పరిమలాదులనుంపించీ
పచ్చికపోకలూ చాలా పండుటాకులునుంచీ, జాజికాయ మొదలగు తాం
బూలపు ద్రవ్యములుంచిరె రామచంద్రా భూమిలో గల చుట్టాలకు ప్రేమ
తో లేఖలు రాసి, అంగ వంగ కళింగా బంగళ దేశాధిపతులు తమ సతులతో
గూడుకునీ తమరంతా యేతెంచీ, మురియుచు వత్తురు జనులూ నగరంతా
నిండిరీ అమోదంపటుకు వారికి నంచిరి పసుపునానే, చెప్పిరి భోజ

నమ్ములకూ చెలియశోభనమనిరి। ఇందుముఖులు తమరంతా పాడు తుజలకములాడిరీ, వరుసగ వలువలుగట్టుకు మురియుచువచ్చిరీ రామ చంద్రాభోరుగొలువగ వాయిద్యమ్ములు శ్రీరాములశిరస్సంట్రీ నిర్మల పుదకమ్ములతో నేర్పునజలకములార్చిరీ బంగరుపట్టుపీతాంబ్రము కట్ట నిచ్చిరి వేడుకలా, తిరుకస్తూరితిలకము దీర్చరే రామచంద్రా కౌస్తుభ మణిపతకమువర్ణకుండలములు వెలుగ॥ పచ్చలకిరీటము భుజకీర్తులనుం చెనుగామచంద్రాబొండుమల్లెలుజుట్టెను శ్రీరాములకూలక్ష్మణునికిపచ్చ నిపందిళ్ళలోనూ, రత్నపుకంబళ్లుబరచీఅచ్చుగ వేదవిప్రులతోవచ్చిన శిష్ఠుగూర్చుండే। బంగరుపీటలపైపట్టువలువలుబరపించే, రామునియుం చివసిష్టుడుభూమిజతెమ్మనిబలికే, శశిముఖులందరు సఖియకుతెలకురులా ర్చిరీబాగుగాచెంగావిచీరసీతాంగనకునుదగగట్రీ, చంద్రకపీఃట్టురవి కెదొడిగిరివేడుకతో, కాటుకకస్తురితిలకము నెలతకు సూటిగదీర్చిరీ చాయగలాబంగారపునెలతకు అద్దముజూపిరి రవముత్యమ్ములుకమ్మ రవమించిన కుంటేళ్లు, ధగధగసందెటిరండలు రవకంకణమ్ములు మెర యా, అప్పుగభన్నస్వయములు ముత్యపుపేరులుబెట్రి ముక్కుపుడుముం గరబెట్రి మువిదకు శృంగారించీ అచ్చమల్లెలుదెచ్చి అతిదగొప్పిడు దురూ ఆభరణమ్ములుదెచ్చి అలంకరించిరీ వేడుకలా, తరుణులం దరు మాసీతాంగనుదోడిదెచ్చి, శ్రీరామునిసరసా తర్లాణిమణి నిలుపు దురూ హోమపుద్రవ్యములన్ని నీమముతో దెప్పించి రామునిచే వాసిష్టుడు హోమంబువేల్పించేవ్రితమున అధిపతియె రాములు, అతి వతో హోమమువేర్చేనారికేళములూ మంచికదళీఫలములతోనూ సతిపతిచేతను యపుడూఫలదానములు యిప్పించ్రీ, అతివలు అతివలు ఆశీర్వదింపుచు హారతులిత్తురు రామచంద్రా॥

మంగళహారతి.

సీతాసమేతాయ శ్రితమనోల్లాస నీతివాక్యాయ అతినిర్మలా

V.R.NARLA MEMORIAL LIBRARY D.P.R.I. Acc. No.

యరాతినాతిగజేసి రక్షించు జగములను దాతవైబోంచు దశరథను తాయ జయమంగళం॥నిత్యశుభమంగళం॥ మానితో జనుదెంచిమధుర క్షణముజేసి శివునివిల్విరచిసీతననుసరించీ భువినెన్నదగునయోధ్యపురికి జనుదెంచు కౌసల్యగారాబుపట్టికిపుడూ జయమంగళం నిత్యశుభమంగళం॥రామచంద్రునకపుడు రాజాభిషేకంబుశాయవలెనను రాజుచెప్పగానూ తామసంబునకై తనవరములిమ్మనగ భూమిపైవాలినాపుణ్యయశుడూజయమంగళంనిత్యశుభమంగళం॥ పితృవాక్యముజరుప ధాత్రీజనులకెల్ల యుత్తమంబనుచుతనయువిదతోడా చిత్తమున యోచించి చిన్నతమ్మునితోడ, పట్నంబువెడలినావరమాత్మకూ జయమంగళం నిత్యమంగళం॥ సకలరాక్షసకోటిసంహారమొనరించి ఆకళంకయగుసీత నీవనిమెచ్చా కరముగదోడ్కొనుచు శుభముహూర్తమునందు చేకొని పటాభిషేకమపుడూ॥ జయమంగళం॥ నిత్యంశుభమంగళం॥

మంగళహారతి.

మంగళం సీతాకుమారిలోకమాతమంగళం॥ ఇందిరావరపుత్రికి॥జయమంగళం నిత్యశుభమంగళం తులసివనములలోను వేదవతివై బుట్టితం,డివరమూగొనితపముజేసిరావణుడుకోరెనని రమణిదేహమువిడచి లంకలోబుట్టినారమణికిపుడూ॥జయమంగళం నిత్యశుభమంగళం॥పద్మములోబుట్టిపంకి కీకంతనిసతాయించివచ్చివచ్చిమిధిలాలోనుజనకునింటా పెరిగీహరివిల్లుయెత్తినా అతివకిపుడూ। జయమంగళం॥నిత్యశుభమంగళం॥ తాటకినిగొట్టియూ మౌనియాగముగాచి రాతినహల్యనుజేసినచ్యుతులనూ మోహించిపెండ్లాడి పరశురాముని భంగపరచించివచ్చినాభామకిపుడూ, జయమంగళంనిత్యశుభమంగళం, కైకవరమూగొనీకానలకుయేగి యోవాలినీ జంపించితారగూల్చి సుగ్రీవుపట్టముకట్టించినిలపిన కాంతకిపుడూ, జయమంగళం నిత్యశుభమంగళం। లంకలోచెరయుండి రావణునిజంపించీకుంభకర్ణాదులనుగూలనేసీ శరణన్నవిభీషణునలకుఅలంకా రాజ్యముభారబోయించనారమణకిపుడు ॥జ

శుమంగళం నిత్యశుభమంగళం॥ తిరిగివచ్చి కైకవరముల ప్రాగించి, అయోధ్యపట్నమ్మున అపుడు యేలీ కౌసల్యజూడగా ఘనముగా పట్టాభిషేకమొందినట్టిచేడెకిపుడూ జయమంగళం నిత్యశుభమంగళం॥

అత్తలు అయోధ్యాపురి ముత్తైదులు బంధువులు జిత్తడిఫలములు దెచ్చి జిత్తజనకజవడికీ కౌసల్యా కైకాసూమిత్రలునూ పుడమిపట్నపువారూ వడింపుదురూ సతులు దక్షిణతాంబూలమ్ములు వచ్చిన భూసురులకునూ హెచ్చుగ చీరెలు హారములు వచ్చిన స్త్రీలకునిత్తురి ఇంద్రాదులకు దాదులకు చెలికత్తెలకూ బాలురకూ పచ్చనిపట్టుచీరెలు జనకుడు తాజదివించె, రామునితల్లికి దండ్రికి భూమిజతలిదండ్రికి అరుంధతి వసిష్టమొదలుగ పెద్దలకందరికి పుడూ మ్రొక్కుచూ వారిచేతను పెకు దీవెనలందుకొను చూ చక్రధరుడు లేచాదిక్కులు వెలుగగ జూచే, లోకాలోకమ్ములకు ఏకముగ విందులు జేసి శ్రీకాంతుల శోభనమిడ చెన్నుమీరగా రామచంద్రా రాముని కేళిగృహమును మేలిమితో శృంగారించి ప్రేమ జానకీపాన్పకావింతురే రామచంద్రా, ఇంద్రగోపపటుపరుపూ, అందముతో పరచించి చంద్రకావితలగడలు ఇరుగడలుంచి రామచంద్రా, పరుపుపై హెత్తగ మంచి సరసల్లాపము సెయ్యామీకు సంభ్రమముగా జేసి శ్రీరామచంద్రా కర్పూరతరువులుగాలీ ప్పుడు విసరగ పువ్వులాతల్పము మంచం మీదికినొప్పులొలుకంగా రామచంద్రా పానుపుపై గూర్చుచున్నా। పరంజ్యోతిమూ, మిక్కిలివాగులు కాంతా, నెక్కి ఘుమర సెనే రామచంద్రా కేళిగృహముకు మేలిమయిన వస్తువులు, చాలా పట్టించెను వేడుకతో కౌసల్యా॥ మేలిమైన నిమ్మా ఫలములు చూతఫలము నూఫలములు మిక్కిలి చారాజితోపు విఫలము దెస్తురే రామచంద్రా, ఖర్జురఫలములు మిక్కిలి కమలాఫలములును పచ్చకొనగా కట్టలునూ వచ్చిదోసపింజలునూ అచ్చుగ దేనెతో నలుజిటి బెల్లా పచ్చులె రామచంద్రా, రంగుగ సీతాతో నూనా డెటిరంగైనా నిమ్మపండులు, వాసన వెలగపండులు సీతకు ప్రేమనె రామచంద్రా ముత్యపు సున్నంచి పచ్చలసున్న పుకాయా తెచ్చి యుంచెనె రామచంద్రా రంజిల్లియు పరంజే మేలిమైన పన్నీరూ, చాల దెప్పించుండెను

వేడుకతో కౌసల్యాకొడుకు కోడలువచ్చి కౌసల్యకు మ్రొక్కగ దూతవ
కుసుమములనుగ నమనీదీవించెగోడల్కి ఓకాంతామణినీతో నీకాంతుడువలి
కినన్నూ, పరకాంతలకెరిగించకు ఓకాంతామణినీవూ, రాజకొమార్తైను
దోడుకు రాజాంగణలందారు, తేజముతో మందిరమ్ములకు రాజీవాక్షు
లుజనిరీసల్లావపుగృహమూలో రఘువల్లభునీవుంచీ, మెల్లగ గలిపీవచ్చిరి
వేడుకతో రామచంద్రా, నెలతవుండూమనీనవ్వుతుతలుపునజేర్చి, నెల
తలునవ్వగ జానకివణుకుతున్న దే రామచంద్రా, తలుపుదగ్గిరాసీతాముసి
ముసినవ్వులునవ్వి, అతిలజ్జింపుచుసీతా అక్కడనిలచెనె రామచంద్రా సి
అంగుళ్యమ్మునురత్నపుబంగరముపుడుదీసీ, అంగనముందరవేసి ఉప్పొంగి
తెమ్మనె రామచంద్రా, పతియాజ్ఞకుమీరకనూ అతిభయమున ఉంగర
మూసతీగొని తెచ్చిఇచ్చినజనుము జేసెనే రామచంద్రా, సీతనతొడలపై
నుంచుకురమ్మని నిమ్మఫలమూలిచ్చి, అమ్మరో లాలించీపరబ్రహ్మమైన
రామచంద్రా, వెలసినవువ్వో దేహముకుణమాత్రమ్మునవాడినన్నూ, అ
వనిజ మెంతసహజనిహారిహరియనెనే రామచంద్రా, చాలులెమ్మని
చేయిబట్టుకునీలవర్ణుండు జానకినీచాలదయతో నప్పుడు, జానకనీ సాగ
టాలలాడుదుమూరమ్మనే రామచంద్రా, తిత్తికితీమంచామిదిచక్కపాగ
డ భారాయనుచూ, భారభిత్రిదుగయునితో మిమ్మదిపదియనుచునూ, తగు
నాడెను పందెములూ, అటవోడనూ రాముకుసీతగెలచెనే రామచం
ద్రా, కోటిద్రవ్యము తెమ్మని సీతబలికెనే రామచంద్రా, సకలరాజ్యవై
భోగ్యముపతినీవాడనుగానా, సకలమునీదెయనుచూ పతిలాలించెనే
రామచంద్రా సీత నివ్వటిస్త్రీలతో రాత్రిపగలుకూడున్నా ఆకలిదప్పిగ
బాసును వేడుకతో సీతసమర్తా పాడినవిన్నగానీ, ఇష్టసంపదలు వైభో
గములిచ్చిరక్షించునె రామచంద్రా॥

సీతసమర్త—సంపూర్ణము.

వేపరుసస్లయి బై పార్టీ. ఇ. జీ. నెం. 94.
గ్రామసేవా ప్రెస్, రాజమండ్రి. కా. 2500 అం. ఇ. జీ. నెం 106

శ్రీరస్తు

స్త్రీలుపాడుకొనుట కుపయుపయుక్తమగు

తలుపుదగ్గరపాటలు
సంవాదములు

శ్రీ వెంకటేశ్వర్లకు- అలివేలిమంగకు సంవాదము

పబ్లిషర్సు:

కౌతు బుక్ డిపో,
బుక్‌సెల్లర్సు అండ్ పబ్లిషర్సు,
రాజమండ్రి.

1947

వెల రు. 0—1—0

శ్రీరస్తు.

తెలుపుదగ్గరపాటలు - సంవాదములు

శ్రీవెంకటేశ్వర్లుకు - అలివేలుమంగకు సంవాదము

శ్రీకాంతామణీ నేనీసఖుడను శీఘ్రము వాకిలితియ్యవే నీవు శీఘ్రమువాకిలితియ్యవే ఓకాంతుడ నీగుణములు తెలిసెను పూరికె వెళ్ళగదోయీ నీవుపూరికె యీమాటలునీవెన్నడాడనది యేమేయల వేలుమంగా అదియేమే భామలమరిగినవాడవునాతో పలుకులేలపో వోయీ ఈపలుకులేల పరభామలనేకూడితిననియిట్లుపలుకుట కారణమే నఖీ పలుకుట తరుణులగూడకయుంటెపువ్వలదండలు యెక్కడవోయి పూలదండలు హరిహరినే నెరుగను భక్తులు అర్పించిరె వో చెలియా నాకర్పించిరెవో సరసిజాక్షి నీయధరము నొక్కినసారసాక్షి యెవరోయి ఆసారసాక్షి తరుణిరో అదియొకఫలమని చిలుకలు తగిలిపొడిచెనేభామ అదితగిలివరదుడనీ చెక్కులకును యీనెలవెంకలున్నవేమోయి నెల వంక గోరువంకలు చుట్టుకురాగా కొరికెను ముద్దులగుమ్మా అవికొరికెన సారసాక్షనీమేనను తెల్లనిచందన మెక్కడిదోయి ఈచందన మెక్కడి పూలతోటలో విహరించగ యాపుప్పొడి గాలెనేతరుణీఆపుప్పొడిపూల తోటలో విహరించుటకును పోయినకారణమేమీ ।నీవు। పోయిన పావురంబుతప్పించుకుపోగా పట్టబోతినె చెలియా నేపట్టదేవ దేవనీబుగ్గ నుకాటుకదిద్దిన సఖియెవతోయిఆదిద్దిన గ్రక్కున చెమటకుజారినకస్తూరి చుక్కబొట్టువో మగువా యదిచుక్కచక్కని నీకొనగోరులు వంగినచం దంబిదిపమోయీ ఆచందం పోలతిరో మ్మునుచాణూరునిముష్టి నిపొడిచి నవంగెనెచెలియా॥అపి॥ చెలులనుగూడుక సరసములాడిన చిన్నెలున్న వేమోయిఆచిన్నెకిభామరో నేనెరుగను బల్ పాము పైనబుట్టెనె॥నేపాపా పాములమీదినాట్లాడినవారికిపట్టుకున్న భయమేమిటిచేపట్టుఅతివలనేవ రికలియలేదని అగ్నినయినమ్రింగనె కారగ్నినయిన అడవిగాల్చిగార్చి చ్చుమ్రింగినఅగ్నియందు భయమేమినీకగ్నియందు ఝుషభిషలనినిను నమ్మనేనికవిషమైననుమ్రింగెదనే॥విషవిషధర దానవిచన్నులు గుడిచిన విషమెక్కువ గుణధామ నీకావిషతప్పగా లేదుననగానవెఇక నీదయతో నలమేల్మంగాదయవునీతప్పగాచెదనఒప్పగానునీపేరుచెప్పముధామ

నీపేరు విరివిగ తిరుమల కొండను వెలసిన వెంకటేశుడనె చెలియా నే వెంకటసరసిజాక్షి నీవింత సేపు నేస్థలముననున్నావో యేస్థలమున॥

శ్రీసింధురాధరీవినవె శేషగిరిశుడ నీవు కేళిగా ధామమునందు వింతవడిదర్పక లీలలయుండినట్టిటుల్ వేమరు వేటలాడచని వేగమె వచ్చితి తల్పు తియ్యవే భామా సద్గుణధామా లావణ్యచతుర సీమా అలమేలుమంగనామా రామామణి నీవేమే పలుకవు ధీమనామా నుదతి తామసమే భామా॥ సద్గుణ॥

వాసిగ అర్ధరాత్రమున వన్యమృగంబుల వేటకంచుబల్ మోసముచేసి చెంచితల మోహముదీర్చగ పోయినాడని మోసముకల్గుబంటుచిక మోహములాడక చాలుపోరా ప్రాణేశా విదళితభవపాశా శేషాద్రిపురనివాసా భళిరే వెంకటేశ ఆశించినాని అతివనుగూడుకు బాసి చెంచితలపాలయితివి ప్రాణేశ ॥విద॥

పాటలగంధికల్లలిటు బల్కకు చాలుబళిసెబామ నే వేటకునేగి నేగిరిల వెంబడనే తిరిగే కుపందులన్ మేటిసినగుంపులన్ పులుల మేగొనివచ్చితి ఇంతిపద్మాక్షి బోటి హాటకమయశాటి చాతుర్యపద ధాటిసద్గుణమణిపేటిహాటకాంగినిను బోటివదలని బోటి చెంచితకూటమి జేకొసి॥ బోటి॥

విరవకేణ్యనీవిటుల వేటకునేగిన కావిమోవిపల్ ధారుణగాటులేమి కనుదమ్ముల్ని కెంపదియేమి చెక్కులన్ గోరులనొక్కు లేమి చెలిగుబ్బకుంకుమమరేఖలేమిరా శౌరీబృందావనవిహారీ నిగమాంకతాయనసంచారీ శార్ఙ్గీరారా కంసవైరీ పరికోరిమణినొనరించినదీదారీ సన్నుతించెద కౌరీ॥ కాంతరమోవిబింబమంది గాటులుగాగను కంచుకంబు శ్రీమంతువసనే తలక్షణము మానిని కన్నులు కెంపు చెక్కులన్ ఇంతకు బేరులెత్తెదను మెల్లశౌరికి ధూళిగప్పెనెయింతి చామంతిపువ్వులబంతి శృంగారషుంలదొంతి మదనుని మేల్బంతి హాంతకారిపరకాంత చిన్నెలను పంతులబల్కొటి యంతటిదాన ॥యి॥

మాటలు పెక్కులేల పరమానిని కూటమిలేక యుండినన్ గాటవు మిన్నలంటుల గంధమున్ శిఖజారుపూవు లేర్పాటుగనిద్రమబ్బు పసుపంటెనదుప్పటి కుర్తులేమిటి రా మేటిఆశ్రితకల్పవాటి సంగ్రామపటు రీటి

పాలితభక్త కోటి మాటలు సరిగాను కిబొంకకు నెరనీటు కాదు నీ నేర్పులు తెలిసె ।బల్ మేటి।

పాలమునందు కస్తూరి సువాసనన్ చెలికాడె గంధముల్ గాలి నిండి బెట్టరసిక ట్టికడి అలసియు వేటలాడితిన్ మేలిమి త్రిమ్మి పుష్పాధు లరికిమహిమ తెల ట్టికి ళింగ పట్టణ బా మణి ముకురాలవోలా మారు నివికోలా మాతో టి షాద్రు లేలా లీలావతియిటు లేనిపోని నేరాము లేక గయ్యాళితనమున్ ।బాలా।

శ్రీరమణీశ నీవిపుడు చెప్పి యున్న దేలదాగురా వారికపువ్వు బూసినను వాసవగు వ్వానరాక యున్నె కస్తూరిసువాసనల్ వెడలతో ట్టుగ వీణె గుర్తు లేరాధీ రానవ కోటి దుపీ రా కలుష పాదకు తా రాకౌస్తుభ ను ణిహార షో రాపో రా ఈ హింపాలంటుకు జార గుణా బుకు సారులుగలదా।ధీ।

జాణతనంబులు లేలవిర జాజిపో దల్పి హారించు వాసనల్ జాణలు మీరు చేకొనిన రాజుల నేగినాగితో ట్టునన్ వీణె వ్యేలకు యేగెవ వుపీణపు గుర్తులు నీవె కాదె పూబోణి సీరదనీల వేణీ మునున రావింద పాణీ మారనీ మేల్పరా శీవన్న డైనబోటున నిమానినినను విడనాడుటజిగె పూబోణి విర కొంటలపాటు మెనను గోంద్రజై నటల్ మృగయావినోదముల్ పొందగనన్యభామల్లను పొందుట జెప్పగ నుప్పలేక ము ప్పందుముగం జితాగ్రిగుమని పలుక్కు మెప్పుడు నందితముచికుందా వందితగోప బృందావంబారు సచ్చిదానందా క్రందుగముంజేతికంకణమున కై యాదము చూడగ నద్దమేలగోవిందా చక్కని కృష్ణుడు రుక్మిణి వాకిటె సరసములాడె నె భామ మిక్కిలి చక్కని రత్నపు మేడలో సత్యభామ నే గాన సత్యమ నే గాన దంతపు రెక్కలతలుపు మూసిన తలకొంగు పీడెనే భామ తెల వచ్చి వాకిట వగలు బలికేటి వన్నెజాడెవరో యి ఆ చిన్న వన్నె కాడెవరో వనితరో సత్యభామ విసవు వసంత గోపాలుడ భామ నేవసంతగోపాలుడ తులసి తెవనితలు చాలగ శేరావాడకు నీవు బోయినా వేటలాడి నేనింటికి వచ్చితి వైక్కసమాడెద భామనను వెక్కస

పరమభాగవతులతో కూడలేద ఈపాముకై పడిబ్రతుకలేనే పామునైన
ఇదిగో శేషుడు కంఠమున్న దున వత్తిన కములోయీకృష్ణ వత్తిన
అతివలుయిండ్లకు పోలేద నే నగ్నిసాక్షిగ బలికితినే నేనగ్ని
అగ్నిదేవుడు ఆత్మ ధువ హస్తమునున్నారోయి నీహస్త
చెలిపాలి డక బోలేదని జలసిధియైజొచ్చె జల|
ముచ్చున నము జొచ్చె వేదములు తేలేదోయి కృష్ణ వేదములు
జిలుగుబంగారుచీరలు తెస్తిని సమ్మతిపడవేభామా నీవు సమ్మతి
జిలుగుబంగరుచీరలుతెచ్చితె వేళగాదు పోవోయి యీవేళ
రత్నములుదాపిన రవికెదెస్తిని రాణియ్యవే భామ నను రా|
రత్నములుదాపినరవికెదెచ్చితె రాధకడకుపోవోయి యీవేళ
వొప్పుగదాపిన ముత్యపుసరములు కొని తెచ్చితినెభామా నీకు కొని
వొప్పుగదాపిన ముత్యపుసరములు కాళిందికిపంపవోయి కృష్ణఆకాశిం
పచ్చిదవనము పరిమెళగంధము తెచ్చినాని ఓభామ నీకుకొని తెచ్చి
పచ్చిదవనమున పరిమెళగంధము భామలకేఅలదవోయిగొల్లభామల
సత్యభామ నీచక్కనిజడలకు జాజిలయిన ముడిచేనేవిరజాజు|
జాజులుముడచే సఖియలుమాకు చాలగలరుపోవోయికృష్ణ చాలగలరు
అతివారోవినవె సత్యభామ నీకాకులుముడిచిచ్చేనే నీకాకులు
ఆకులుముడిచే అతివలు మాకు అందరున్నారోయీకృష్ణ అందరు
వనితరోవినవే సత్యభామనీపాదములకు మొక్కెదనే నీపాదములకు
అవతలవీధిని రుక్మిణియున్నది ఆయుష్మంతుడవోయి దీర్గాయుష్మంతుడ
తోయజాక్షినీవుచక్కనిదానవుతొలకరి మెరుపు వేసఖియనీవుతొలకరి
తొలకరివానలుకురిసిమెరిసితె పొలముదున్నుకోవోయి నీవుపొలము
సఖియరోనీవంటి చక్కనిస్త్రీలను మొక్కడజూతునె భామనేనెక్కడ
సమ్మతిపడిమది సత్యభామ తాగడియతీసె కడువేగ తాగడియ|
ముసిముసినవ్వులు నవ్వుచుకృష్ణుడు పాన్పుకడకునే తెంచె పూలపాన్పు
ఇన్ని నేర్చినవన్నె కాడనీకిపుడు తక్కువేమోయి నీకిపుడు తక్కువ
అల్లపుడు నీవుబంపిన కర్పూరపిడెమందితినే భామ నేవిడెమందితినె
[illegible]

జోడుగూడి కోలాటములాడ జూడబోతినే భామా నేచూడబోతి
అల్లదినీ మెడహారములు అడిగితే యిచ్చినావటే మోయీకృష్ణ యిచ్చినావ
గొల్లదియొకసతి పెండ్లికిబోతే కోరిఇస్తినే భామనన్నడిగితే యిస్తినే
నారాయణనీచక్కని దేహము నలుపెక్కినదే మోయికృష్ణ నలుపెక్కిన
నల్లటివాడని జనులుపొగడక నాతిరోవినలేదటా వేమోనాతిరో।
గోవిందుడనీచక్కని గోరులు కొనలుకందెనో మోయినీకొళ్ళుకందె
గోవర్ధనగిరిపర్వతి మెత్తితె గోళ్లుకందెనే గొనగోళ్ళు
నిజముగనీసోగకన్నులకు అరుణచ్ఛాయలే మోయీకృష్ణ అరుణ
నిన్నటిరాత్రిశివరాత్రంటే చూడబోతినే నేనూ చూడబోతి
వద్దికెతోడుల భద్రాచలమున నుండాము రావోయీ యిక నుండువాం

పున్నామ—ఆదితాళము

కలికి కవాటము బంధము జేసిన కారణమేమేలక్ష్మీ కారణమేమేలక్ష్మి
కారణమేమని యడిగెదవు నీమది తెలియగలేదటవోయి స్వామి తెలియక
తెలియక చింతన జేరితే పంతమేలనె లక్ష్మినీకు పంత
పరమాత్మనీకు పంతములేటికి పదరవాడుపోవోయి స్వామిపదరవద్దు
చెంచేతయానిమది చింత జేసెదవు చింతయేలనె లక్ష్మినీకుచింతయేల
కొంచపుజాతి చెంచితానుపతివియనుచు చింతేరానాకుపతివిఅనుచు
కలికికవాటము దెరవనిప్పుడె యీకంఠహారమిచ్చెనే యీకంఠహార
కంఠహారము చెంచితకిచ్చి అంచితగూలుము స్వామి అచెంచిత జలు
దుబులుదారుచీరెలు దెచ్చితి చేకొనవేమేలక్ష్మి ననుచేకొన జిలుగులు
ఉదార చీరలు దెచ్చి తెచెంచితకిడితివోయి స్వామిచెంచితమల్లెపూ
వులదండలు తెచ్చితె మగువకిచ్చిరావోయి స్వామిమగువకిచ్చి యిప్ప
పువ్వులు ముడిచి చెంచితకిచ్చికే ద్రిగొనవోయి స్వామియిచ్చికేరి కరి
మేఘుంకున గండభేరి లెరిలిగాసితి పడతినెలక్ష్మితెరిమి గాసితీప్పుటకు
చెంచితదోడ్కొని గరుడాద్రికిబోనోయి స్వామిగరుడాద్రికి బండిగ
ప్పలుచాల జేసితిదండమయిక చేకొనవె లక్ష్మిదండమయిన పెండ్లికొమ
రుండైకనందుకునాదీవానలివిగో స్వామి నాదీవన శరణుశరణు శ్రీలక్ష్మి

శరణుశరణుయింది రానీకు లక్ష్మిశరణునవ్వచూను, శ్రీరామవాకిలిదీసెద
గట్టిగాను రావోయిస్వామిగట్టిగాను మదనజనకుడు మగువదోడ్కొని
మందిరమునకూనేగె॥

నాదనామక్రియ—ఆటతాళం

వెన్నదొంగ నిన్న రాత్రివచ్చిన ద్రిమ్మరివాడెవరోయిఆమగవా
రెవరోయి భామామణిరో నినుపెండ్లాడిన రామకృష్ణుడనె కొమ్మనేరా
మకృష్ణుడనె కృష్ణుడయితె రాత్రివేళలోవచ్చిన పనులేమోయి ఆ
వచ్చిన పనులేమోయిమత్స్యగంధిరోనీపొందుకు నీ కూడివస్తినెభామా
నేకూడివస్తివె మచ్చికవగలు శాయంకరాత్రిరచ్చలేలపోవోయిఆరచ్చ
లేల రచ్చలుబెట్టక రమణివచ్చలకడియములివిగో భామా ఆపచ్చలకడి
యములు మాకువద్దుయిక వాకిలితియ్యవోవోయి నేవాకిలితియ్య
జీరెలుసొమ్ములు నీకనిదెస్తినివాకిలితియ్యవెభామా ఓరవాకిలితియ్యవె
ఓరవాకిలితియ్యనునేను దూరరాకునిలువోయి నీవుదూరరాకు॥అతివరో
నేను దూరివస్తి నెక్కువ బ్రహ్మచారిని నెక్కువ ఎక్కువబ్రహ్మచారి
వయితే చెక్కిటగోరేమోయీ నీచెక్కిటగోరేమోపంచవన్నెచిలు
కను ముద్దాడితె పట్టిగీచెనే భామాఅదిపట్టి॥ చిటపటచినుకులదుప్పటి
తడిసెను రానివ్వగదెభామనను రానివ్వగదె॥ చిటపటచినుకులదుప్పటి
తడినితె దానింటికిపోవోయిఅలదానింటికి। రవ్వలుచెక్కిన రాగిడి తెస్తిని
రానివ్వగదెభామ నను రానివ్వగదె॥రవ్వలుచెక్కిన జాగిడి తెస్తెరాధ
కడకుపోవోయి కృష్ణ రాధకడకు॥ పచ్చలుచెక్కిన పతకముదెస్తిని
చెయ్యివ్వవెభామ నను పవ్వళించగనివ్వవె॥పచ్చలుచెక్కిన పతకము
తెస్తే భామకడకుపోవోయి గొల్లభామకడకు॥ కస్తూరిపరిమళగంధము
తెస్తిని కౌగలియ్యవెభామ నను కౌగిలించవే। కస్తూరిపరిమళగంధము
తెస్తె భామలకే అలలవోయి గొల్లభామలకే పూబోణిరో ఎవ్వరో
బోధించినపలుకులుపలికేవేమెభామవలుకులుపలికే॥శంకరుడానిరొమ్ము
నదాకినకుంకుమడెక్కిడిదోయీ ఆకుంకుమ॥ ఆకుంకుమగాదె గురుతు
పాదంగూడినకెంపు ఆభామయని కూడినకెంపులె॥మక్కువపాన్పునను

పరచిన మొగ్గలనొక్క లెక్కడివోయీ నొక్కలెక్కడివి॥ నిన్నటి రాత్రి పరచిన పాన్పు వత్తుకున్న దెభామా అది వత్తుకున్నదె। నిన్నటి రాత్రిజడలతో విసిరిన నెల్లతెల్ల పేరేమోయి ఆనెలతల పేరే। నీకంటె పర స్త్రీల నెరుగనని పాము నైనబట్టెదనె భామ పాము నైన। పాముమీద పవళించినవారికి పాముఅనగ భయమేమి కృష్ణ పట్టుకున్న। అందగాడని చెంపలనలదిన గంధము లెక్కడివోయీ ఆగంధములెక్కడి। విందుజేసిపకచుట్టము నాకుబూసినాడె ఓభామ నీకు తెలియ దేసద్గుణధామ। గోవిందుడని చక్కని కొనలుకందెనే మోయి ఆగోళ్ళుకందెన నారాయణ॥ చక్కని దేహము నలుపెక్కనదేమోయి కృష్ణ నలుపెక్కనె బృందావనమున గోవులకాచిన చందనంబది సీలవేణి ఆచందనంబంది అన్నిటికన్న పరిజెప్పేవు ఎన్ని నేర్చినావోయి నీవు ఎన్ని నేర్చి। కన్నెరొయది నిజములుగాని కల్ల కాదు పూబోడి ఇంత కల్లగాదు। వేణునబట్టు తాండవకృష్ణుడు యేమివరసగావలె నీకేమివరస। అక్కరొననవలచి పిలిచిన దేవుడు అత్తకొడుకుగావలెనే మేనత్తకొడుకు.

ద్విజావతి—ఆదితాళం

లాలియనుచు పాడరేలోలలోచనులారా హరికి బాలగోపాల శౌరికి బాలికామణులు మీరలూ ।2। నందగోపనందనునకు నలజనానందితునకు కందర్పసుందరాంగునకును శరజాక్షునకును ।లాలి। ।3। క్రూరదనుజవారకునకు తారమునకు భక్తవనజగ శూరునకును స్మితసుధాసారస సంతానునకును ।లాలి॥ ।4। వారిజాతలోచనునకు చారు పీతాంబరునకు జారచోరాగ్రణికిని వారిజభవనందితునకు ।లాలి ।5। సామగానలోలునకును నాగతిలకపాలునకును మామక స్వాంత కమల దామ శేషాద్రిపతికి లాలియనుచు పాడరే॥

సంపూర్ణము.

పేపరు సప్లయి బై ప్యార్లీ. ఇ. జి. నెం. 94.
గ్రామసేవా ప్రెస్, రాజమండ్రి. కా. 2500 లు. ఇ. జి. నెం. 106.

శ్రీరస్తు

స్త్రీలుపాడుకొనుట కుపయుపయుక్తమగు

కుమార్తెను అత్తవారింటికి పంపెడు పాట

పండిత పరిష్కృతము

పబ్లిషర్సు:

రౌతు బుక్ డిపో,

బుక్ సెల్లర్సు అండ్ పబ్లిషర్సు,

రాజమండ్రి.

1947

వెల రు 0—1—0

శ్రీరస్తు

శ్రీరామచంద్రాయనమః

కుమార్తెను అత్తవారింటికి పంపెడుపాట

[౧] సెలవిచ్చిమాయమ్మ సెలవిచ్చినామమ్మా, చెలగిమీఅత్తిం
ట్లో బుద్ధిగనుండమ్మా, యెవ్వరేమాడిన యెదురాడకమ్మా. వీధిలో
నిలుచుండి కురులిప్పకమ్మా, పలుమారుపలుదెరచి, నవ్వబోకమ్మా,
పరమాత్మతో గూడి, వెలుగుమాయమ్మా వార్ని ారనిపువులుము
డవబోకమ్మా, పెద్దలగురుతెరిగి, నడువుమాయమ్మ, ఆకలివుంటేను
అడుగబోకమ్మా, అత్తగారితో పోరు, చేయబోకమ్మ, నాతోటిచేసిన
మంకుపోరెల్ల, మెరుగనిఅత్తింట్లో జేయుబోకమ్మ, నెలవంటిబాలు
డు నీలమేఘమురీతి, నెలతిరోనెడబాయ కుండుమాయమ్మ, చేరుచు
క(?)లచీరెపంపించెగాని, వారాసికొక సొమ్ము అంపించెకాని; మాయమ్మ
లక్ష్మిదేవి (౨) ఇంటిచందుర్డుయింటిపైనుండు, యింటిపైనుండు
నీకంటిపైనుండు, కలువపూసితె, కొలనిలోనుండు, కన్నవారువర్ధిల్ల,
పెంచితిమిమెండు, అత్తమ్మకెన్నడు యెదురాడకమ్మ, యిన్నాళ్ళవలె
కోపముంచబోకమ్మ, నీవుయేమన్నాను మేమువిన్నాము అత్తవారింట
యేమనబోకుమమ్మా, బొమ్మరిండ్లున్నావి, బొమ్మలున్నవి, బొమ్మల
కుపెట్టేటి సొమ్ములున్నావి, అమ్మఆడేవులతోటవున్నది, సమ్మతిగ
మీరొచ్చిఆడుకొండమ్మా, లక్ష్మిఅత్తలుపోయెనుఅనుచు, లక్ష్మిమామీ
దఅమ్మదయవుంచు, వెంటనేలక్ష్మిసంతోషమనుచు, పట్టెడపెరిగినది
మననోముఫలమనుచు॥మాయమ్మ॥ (3) కట్నముగయిస్తాము కామా
క్షిపనము, పట్నములోవుండేటి పట్టుచీరలను: కలువరేకులచీరె ఘన
మయినచీరెచెలియలు మెచ్చేటిచీరలంపేరు, బంగారవపట్టుపికసించె
నమ్మా. శృంగారముగానీవుచేకొందువమ్మా. పడకటింటికితగినసామాను

జేర్చి. వడి వడిగనంపేరు వసుధలోనమ్మ, గన్నపుత్రియత్తిల్లు పోయే
నుఅనుచు గారాబుగాతుర్చి । కౌగిలజేర్చి చెక్కిళ్ళుముద్దులు మక్కు
వతో బెట్టి । చక్కగనుమములుచుట్టిపం పేరుమాయమ్మ (౪) అరటా
కువంటిదీ ఆడజన్మంబు సుభద్రనెత్తుగాజూచిరావమ్మా లక్ష్మియనగ
పేరుబెట్టినానమ్మ గోత్రానకొక బిడ్డపుట్టిందిఅమ్మ । చేయునిశ్ళంగార
మాయనేమనకు । చూచిసంతోషింపుమాయమ్మనీవు।పదహారువేలగో
పస్త్రీలనులోను । కులశ్రేష్టంబయిన శ్రీ క్ష్మిదేవమ్మ।పూబోడులతో
న వెలిగితిరిగింది పువ్వులతోటలోఆడుకొన్నది శిరమునసుంచి శ్రీలక్ష్మి
గజూచిముందుగజూచి శ్రీలక్ష్మిగనెంచు।సోండ్లుకొంచెముగాని యౌవా
వనము లేదు యేవిధమయినానుకాపాడుకొండి వంటనెరుగదువడ్డింపనె
రుగదు।నిందుపరుపుమీదపడవంగ నెరుగదు మాయలక్ష్మిదేవినిఅమ్మఆ
దరించూమాయమ్మ(౫) హెూమభాగంబుననుంచెదనునేను జగతిలో
ఒకటిచెప్పగలేక ఆమెనుదండిః పవలదటయనుచు।అయిన పెద్దలువిన
గలిగితెచాలు అనతిచ్చిపంపండి పొద్దుపోయెను।యేడుతిరుమలకొండ
సేవించవలెను ద్వారకపురపట్నంపొయిచేరవలెను । యెదురుకోలావా
రు యెదుగరాగలక్ష్మినితోడుకొనివచ్చేటపుడును । కంచుదివిటీలవారు
వెలుపట్టగాను కామధేనువులెల్ల కదలిమెదలగను । పన్నిద్దరాళ్వారు
సన్నుతులుచేయనుమాయమ్మ లక్ష్మిదేవమ్మ స్థలమునకురావమ్మ (౬)
వాడెత్తి మెరుండిఆవుదామనుచు।కూడివచ్చియెంతో సంతోషమనుచు
అంతట హరిబాలదిగ్గునలేచి పీతాంబరములకొంగు ॥ దీనికొంగుజార,
ఇందరిటుపోయిరీతొత్తులిటపోయిరి । పాలకీపట్టేటి బోయిలిటపోయిరి
మాయత్తమ్మపోవమ్మ—పట్టంపుదేవిగా యుండుమాయమ్మ రాముని
ధ్యానంబుచేయుమాయమ్మకొత్తగయెంచి నీవుకోదవుంచకమ్మా హరి
వద్ద కలసి మెలసి యుండుమాయమ్మ । మాయమ్మలక్ష్మిదేవమ్మ
యింటనుండవమ్మ

లక్ష్మీదేవి వర్ణనము

(౧) అమృతంబుతరువంగ అందుజన్మించిన ఆదిలక్ష్మీపూర్ణచంద్రునితోడ పుట్టినసిరిదేవపుణ్యశాలి, పాలసముద్రునియింటనే పెరిగిన భాగ్యశాలికి సామాజవరదు పలుకు రాణిఅయినకోమలాంగికి సొంపులు ఒప్పులకుప్ప, చక్కనిచుక్కవంటిది, రూపులలోరూపు అందమైనలోకలక్ష్మీకోరికోలకనవారికి రంగుబంగారమైనది, శ్రీమన్నారాయణవామభాగాన నెలకొన్న దేవికి,యిందిరనీలవుమణివంటిచక్కనిగోవిందుదేవికి అందముగ కుచమధ్యను నెలకున్నయిందురాణికి త్రిభువనములు కుక్షివిధరించి, నిలచి మహిమచెప్పెను, తనుతోచిమొగమెత్తిహరిజూచి ముసిముసినవ్వుదేవికి తొలకరిమెరుపు బోలు చిలుకలకొలికివంటిది, కలికి చకోరంపుకనులచూపు కమలాలకిప్రియాలాడి. మొగమునచిరునవ్వు తేరంగమొలకపంకపు మొలవంటిదిహేయి వర్ణమ్మున సంపెంగపూబంతివంటి దేవికి, సన్నముగానడుమునడికుందనపు చేతిబొమ్మవంటిదిచిన్నతుమ్మెదగుంపులలనాడు తురుముదేవికి, మంగళమే చక్కని మన్మథునిగన్న మహాలక్ష్మికి శుభమంగళమేహరి శ్రీలోపలమోహనాంగిదేవికి రంగునగజనిమ్మ పండువంటిది పూలచెండువంటిది. అంగన అచ్చంగపువ్వులశృంగారు దండవంటిది. సామజములుహేమకుంభాలు భాగీరథీజాలములు, ప్రేమతోడతుండానవైతు శ్రీదేవిమీదికియిదుగడల అమృతంపుగజమును కడుసంభోగమ్ములు, కడువేడ్కతోనయ్య కదలకున్నదిమహాకాంతిలక్ష్మి, శుభవస్త్రములు కట్టినట్టిది లక్షణములోకి, మెల్లచూపులరాజ్యలక్ష్మీదేవికి కస్తూరి పరిమళము నాథుచందనగంధములది వెన్నున శ్రీవిష్ణుమహానుకూలమున యొప్పశ్రీమహాలక్ష్మీదేవికి లేతకొదమునుమంచిచూపునుకనువాలు.కనులలోపలసూటిగ కటుకదీర్చింది సూరాణివంటిదేవికిచక్రిధరునితోటి సాపాణిముత్యాలసరులుదూలగ చక్కపగడల సాచికలాడిగెలచేవ సరరాణికి చేతులాతామర పద్మరేఖలుగలవుసూత్రధారికి, చెవులముత్యమ్ముచూచుకమ్మలచేడెముద్దరాలికిమూాక మామిడిలోపువంటికోక

బోదెవంటిది । శ్రీ కాంతాశోభితుడయియొప్పు శ్రీమొగలిరేకువంటిది ప్రహ్లాదవరదులా కాచియున్నది । యేకచక్రంబున శ్రీనరసింహుల చేకొనియున్నది॥ అందరానిచూతఫలమువంటిదికంకంఠవంటిది। పుడమిపతిమత్తగజమువలెనడచికలు దేవికి॥ జడవిలో కాంతాభి మదు కెక్కి వామభాగమయినది పలికినవ్రత బొమలుముద్దు పొగడవుతెర దేవికి వచ్చిం ఈపుకొమ్మవిరిచినదిమేను దాయవంటిది।మచ్చవేసిమట్టమాణిక్యంవంటి లక్ష్మి దేవికి కుందుకుందు లేని నిండుచందమామలెగడమొగమినకుందరదనదండపతి కందామయినచంద్రవదనకు।రత్నమాణిక్యాలకట్టించి బంగారుకుప్పెనురమున చక్కనికొండలకు యిలొల్లనాదీర్ఘకొప్పు దేవికి । నల్లకొండమీద ఉదయచంద్రునిరేఖపొడచినరీతి సన్నమయినపాపిటిలోదిచంద్రవంకకలిగున్నది। యెడమచేతనుఅద్దముపట్టి మెరిపించి మొగముజూచుచు।సరులుదుద్దులు కురుగోళ్ళదిద్దుచు తురుముచూచు దేవికివామకరంబున చిలుకబట్టిన శ్రీరామరాముని ప్రేమతో ఘుత సహాపించునట్టి । కామరూపిణి సత్యరూపిణి సదానందరూపిణి సృష్టికర్త అయిన జయమంగళంబౌసగు సాంతలక్ష్మిఆవునేతితో వండిన అరిసెలు అప్పడాలు పప్పుబూరులు భోజనము సుఖమాయె వేలసంఖ్యలుగలియగట్టిమీగడగంగబాణంబులు ఘనతమీభోజనములుసుఖమాయె భోజనంబులు పువ్వుబోడికి । బంగారుచెంబులతో ఉదకంబు డెప్పించి బాగుమీరగ, చంగావిరంగాసతులుచేతులు॥ కడిగేరు చెంగలింపు అంబుజాక్షిమంచి ఆకులా ।మడచిచ్చిరి అతివలందరు తాంబూలములుచేసి సఖియూరసములతోడనుజూపె.

ఈశ్వర భృంగివాదము

౧ రాజనరేంద్రవరపురమున రాచకారణమే మోకాని రమ్యముగకోటీశ్వరూడు రమణినొకతె తెచ్చినాడట యెరుగవా పార్వతియెరుగవా తేజములలరగ నఖండగౌతమతీరమునందుననుంటిగా రాచకాపూరాతన తెలియలేదుభృంగీశ్వరూడా।వేగ తెల్పినాతో బల్కరా ॥రా॥

౨ బంగారపుబొమ్మవలె పార్వతీనీవుండగాను గంగమాంబను దోడతెచ్చుకు పొంగిశిరమూనబెట్టుకున్నా । ఔరుగవా పార్వతీమెరుగ వాగంగమాంబను దోడుతెచ్చి పొంగుచుశిరమూనబెట్టుకు యింగితా మెరుగని మరిమేరంగడు బోధించినాడు యేమయా స్వామియేమయా॥

3 నిండువేసవికాలమునజలముండునో లేకుండునోయని । దండిగా నదిదెచ్చి జడలోదాచియుంచినానుగాని మెరుగనే పార్వతి మెరుగనే లేనిపోనిమాటలన్ని కల్పనజేసేరుగాని। స్వామిదెచ్చిన యుదకమైతే చక్కని మోముండు లేమి అడుగవే శివుని అడుగవే॥

౪ లేనిపోనిమాటలన్ని కల్పనాచేసితివాల । మోముగానవచ్చెనాను । మనబృంగిఅయిన జూచెనటచాడీగోరి బృంగిమాటలుచక్కగానమ్మితివీనీవు । పోడిమీగాగ వుదకమైతె । వనజములుండు లేమి యెరుగవా పార్వతీ యెరుగవా॥

౫ సమయమాయినప్పుడు బొంకులుచక్కగా బొంకేరుగాని విమలమౌగల కమలమయితె।విశాలనేత్రములుండు లేమొ అడుగవే శివుని అడుగవే॥

౬॥ కల్లలూమీమాటలాని పిల్లవాడుబల్కినాడు।పుల్లపంకేరుహంబయితె।పూసినేత్రములుండు లేమి । ఏమయా స్వామీ యేమయా కల్లలూ మాటలాని మనపిల్లవాలు పల్కినాడు । చల్లనిపుదకములయుండు చక్కనిమీసములుగలవు । నమ్మవే ముద్దుగుమ్మవే॥

౭ తల్లిరో।నామాటలుస్వామికి॥ కల్లలనితోచితేను। తెల్లనివుదకములయుండు। నల్లనికురులుండు లేమి అ॥శి॥ ఆకురులుగానవచ్చెనాని అలకుర్రవాడు పల్కినాడు వెర్రివెర్రిపనులమీరు వెలదులనెచ్చటచేర్చినారో ॥యెస్వా॥

౮ కుర్రవాడిమాటవిని । వెర్రితో నీనడుగదగున । కురిలివెపద్మముపయి కుదిరెన తుమ్మెదలుగాని ॥యె॥ స్వా॥యె॥ మింటబారెతుమ్మెదలు। మనయింటకుదిరి యుంటెచాలు జంటబాయక స్వామిజడలో కంఠమూన మెరయుచున్నది ॥అ॥

౯ కంఠమూనవచ్చెనాని, మననచంటివాడు బల్కీవాడు, యిటు వంటికానిపనులేకొంటిపిల్లలునేర్పినారో, మె॥స్వా॥ కొంటెపిల్లవాడు మనయింటనె యున్నాడుగాని, పంకజాక్షినదులయందు, శంఖమూ లుండూటనీవు మెరుగవా॥

౧౦ అబ్బురముగ మగనిమాట కుబ్బితబ్బిబయితివిపుడు నిబ్బరము గమేనుపయిని, గబ్బిగుబ్బలున్నవదుగో చూడవే॥అ॥శి॥అ॥ తబ్బిబ్బు మాటలకు భృంగి, తంత్రిగాడయియుండెగాని జబ్బులేని ఉదకమందు జక్కా సపత్నులుండెగా ॥మె॥పా॥మె॥

౧౧ కన్యపడుచును జూచితేనుచిన్నెలెక్కడదాచుతాను, తిన్న నగు వుదకంబుపైన పన్నూగారున్నదదుగో ॥అ॥శి॥ సన్నపూనూ గారుగలదని, పిల్లవాడుబల్కుమాట, సన్నుతాంగినదులయందుపన్న గములుండూటనీవు మె॥సా॥మె॥ ౧౨ తల్లిరోనామాట నిజమె, అల్లస్వామిమాటనిజమె, తల్లిమనముగ్గిరికిసాక్షి స్వామిమార్కండేయు లేగద అ॥శి॥అ॥ గంగమాంబను తోడితెచ్చుక పొంగుచూ శిరమూ నబెట్టుకు గంగాధరుడు గారుతోను, దొంగమాట లాడుతాడు మె॥స్వా॥ ౧౩ గంగగాదె మనిగాగు, కయ్యమూబెట్టుకొరకు; భృంగి గాడికి సాధుజనులుబోధజేసినవాడుగాని ।అ॥ మోదముగశివునిసంవా దము, విమలముగ రచించినట్టి సాధుజను లెవ్వరో నీతిబోధజేసిరేమొ తెల్పరా।౧౪ వాసిగాశ్రీగౌరి రామదాసురావిడిచేసినాడట యుల్లాస ముతో నాథమనవిచేపినానుగాని నేను మె॥పా॥ రామలక్ష్మణదారాల టరమ్యముగ కృపజేసినాడట కామితార్థము లిచ్చుతాడట కరుణతో రక్షించుటకు ।నా॥

మేనకకు పార్వతికి వాదము

మేనకాబుద్ధిగానకా, తల్లిదండ్రిలేనివడుకే శివుడు ఆచెల్లెలు వుండేవాడటే, యిల్లుపొల్లులేక యేవేళజరిగిన, అల్లుని సరిబోలు ముల్లోకమునలేరు ౧ నందిపైనెక్కుటలేదమ్మా, పాములందమటు భూషణములమ్మా కుందనపుబొమ్మా కొమ్మా నీకూతురు సుందార మనగవురుకందమేమియులేదు ॥మె॥ ౩ తిండికివిషముదినుడటె కవ్వ

కొనుటకు వస్త్రములు లేవచ్చె, కుందనపుబొమ్మకొమ్మా నీకూతురు సుందారరిమసగవుకందాయేమిటేలేదు ॥మే॥ ౪ నల్లని తలమీదగల దాటల్లా గురాళ్లరాల వెంటబోనాట ॥మే॥ ౫ వరములిచ్చికోరినవారిని। దానిసిరులంటవలదేమిటి। పరమవిరక్తిభక్తులర క్తినరశివురివిశ్వనాథూసత్కీర్తి॥ జవాబులు ౧ తెలియరమ్మమీరు దేవాదిదేవుని।నిలయునిమనగౌరి పాణేశుని । అతడేతలిదండ్రి ఆతంతోడునీడ।అతడేగద ప్రభువులందాకిని హితముగా నాకూతురేమినోచెనోగాని।బ్రతుకకు గాదది వజ్రపడేంర మోయమ్మా॥తే॥ ౨ చదరాతి కుంకుమతరుగాని పసపూఆరుగానిలే మణిమంగళసూత్రము । తరుగానివయసుచిత్తముబుట్టె ముక్కంటిమరణములేని విభుడెట్టికితు॥౩ నల్లానికంఠము తెల్లని దేహాము చల్లాగకలనుండు చందమామ॥ యెల్లలోకములకు నాఅల్లుడెరాజామె యెల్లజీవులకెల్ల తల్లెనాపిల్లయె ॥తే॥ ౪ పరమభక్తులపాలి వరకల్పవృక్షము। నరసిపుంవిశ్వనాథుడ మాచలమేలనయ్య ఈజంగాములింగాము ॥తె॥

పార్వతికి లక్ష్మికి వాదముపెట్టించిపాడవలెను.

గౌరిదేవిని శంభుదేవికిని గళమునవలుపేమమ్మా ॥గౌ॥ ౨ నారీమణినీవిష్ణుదేవుడు నల్పుగాడటేకొమ్మా॥లక్ష్మి॥ ౩ బిరుదులేనికాంతుడుజగములో బిక్షమెత్తుటేమమ్మా ॥ల॥ ౪ బలములేకను బలిచక్రవర్తిని అడుగలేదటెకొమ్మా ౫ శంకలేకను శంకరుకరమున జింకవుండుటేకొమ్మా ॥గౌ॥ లేనివనవాసముకేగుట జింకకొరకునుసుమికొమ్మా ౬ హద్దులేకనీమగడు నగమాడురూపుయేమమ్మా ॥గౌ॥ ౭ ముద్దుగుమ్మా నీ పెనిమిటిమురహరి యోగిగాడకొమ్మాచింతలేకనీకాంతుడుబ్రహ్మశిరము దుంచుటేమమ్మా ౧౦ పంతముతోడుత రావణబ్రహ్మతలద్రుంచుటకొమ్మా ౧౧ పార్వతిపతినీవిభునకు నిలువున పాములున్న వేమమ్మా౧౨ జలనిధితనయనీ పెనిమిటపన్నగశయనుడు గాడాకొమ్మా ౧౩ యేమిలేక నీకాంతుడు ముసలియెద్దునెక్కుటేమమ్మా పంతముతోడుత రేపల్లెవాడల్లోపసులుగాయడాకొమ్మా॥గౌ॥

సంపూర్ణము.

శ్రీరస్తు.

స్త్రీలు పాడుకొనుట కుపయుక్తమగు

చిలుకరాయభారము

స్టాకిస్టును:

యన్. అప్పలస్వామి అండ్ సన్సు,

బుక్సెల్లర్సు, అండ్ పబ్లిషర్సు రాజమండ్రి.

1947

వెల రు 0—1—0

శ్రీ ర స్తు.

చిలుకరాయభారము

ప్రాణపాదంబైన పంచావన్నల చిలుక రావే తనావిభునితో తేడి
వేతన్నాడనట్టిమాటలన్నీ మొన్నవింటినా మేనమామకొడుకుకీ రిగా తను
పంతామాడేనూ తన్నెగాని పెండ్లిఆడననుచూ పట్టుపట్టెనే విప్రున్ని
బంపీతికబురు తెలియాదాయె చిలుకారో ఏవిధమ్ముగ్రనైనతనవిభునితో డి
తేనే భీష్మక కొమారుడు పంతాముతో బట్టుబట్టెనే శిశుపాలునికి చ్చి
పెండ్లిచేతూననుచుపలికేనే తాపెండ్లికోడుకాని యెదురూగ తానిలచి
పలికేనూ తా బట్టినాకుం దేటికి మూడేకాళ్లనుచు కమలనాభునిపొందు
యెన్నాడుకన్నులగందూను కరుణాకటాక్షులూ యెన్నాడు తన్ను
మోహించునో పరమదయాశూరుడూవచ్చి తనయెదుటా నిలచూనా
కరుణాతోనన్ను పెండ్లాడునా గౌరవించునా గౌరిదేవిని తానుపూజించి
నగరికి రాగాను కనకరత్నమువాలె తాళిపట్టేడగట్టేనా మునులెల్ల
దీవించి ముత్యాలతలంబ్రాలు బోసేరా సురలెల్లదీవించి మంగళా
సూత్రముగట్టేరాఘునులెల్లదీవించికంకాణమ్ములుచెయిగట్టెరావిదర్భా
దేశమువారు విచిత్రపడి తన్నుచాడూరా సిగ్గూబాడి నాశిభాలూను
తనతల వంచునా వెరువకుమనిజెప్పి వెన్నుడనను చెట్టబట్టూనారుక్మా
కగుని పంతాములన్నీ వడిగవొక్కనా కరుణాతో శౌరిపెండ్లాడునా
వగనాకెపోయక్క వైకుంఠధాగూలూ వచ్చ్చాను వచ్చినక్షణ
ములో మెప్పైనవరములు యిచ్చేవా మెచ్చి నాకందెలు కట్టేవా
ఆలాగే ఆదిశేషులూ మమ్మాదరించుతే ఘనమయినవజ్రాలాఅందెలు
కాళ్ళాగట్టేనూ ఎరనినిముక్కూకి వెండిభమిడీ పొదిగేరు పచ్చనిరెక్క
లకి హెచ్చైనముత్యాలూ గుచ్చేను పుట్టించి పట్టాభద్రుల కల్లాల
శాంతవే ఇంకొ [illegible] రాజాధిరాజులకట్టిన కోడుకూలు కోరకన్న

2

అల్లుళ్ళు ఆడబిడ్డలూ మనమూలు సకలసంపదలు కలుగా కోరావే అదియేమొఓయక్క ఆందూకునేనా స్త్రీనా ఘట్టిగ వైకుంఠపురమందు తనకిల్లూగట్టావే ఎన్నాడు తన్నేడాబాయకూ అక్కరో జూడుమని జెప్పి గోపూరమెక్కేనూ దిక్కులూ దిమూలూ నాలూగు రాజ్యాలు జూసేను దక్షిణభూమంతాతప్ప కాతలమెత్తి జూసేనూ ద్వారకా పురమందు కనకగోపూరాలు జూసేనూ, అభిషేకపూజాలు జేసేటి వారీనిజూచేనూ నవ్వుచువచ్చేటి నల్లబిళ్ళలవార్ని జూసేనూ, బారూ గావచ్చేటి పచ్చాబిళ్ళల వారిని జూచేనూ బలరాముడు మొదలగు ఘనమైనదొరలాను జూసేనూ ఆవెనుకవచ్చేటి ద్వారపాలకులానూ జూసేనూ, ఈవెనుకవచ్చేటివిప్రపాలకులాను జూసేనూ ఎక్కువాగు ర్రాలుయేనుగులకదులూలచూసేను, శృంగారవరమూలు శ్రీకృష్ణా లూపొగడాజూసేనూ వేగామెగోపురముదిగి చిలుకతావచ్చెను ప్రదక్షిణములుజేసి పాదపద్మములా కొడిగెను వసుదేవనందనుడ వచ్చి రమణినిచేకొను చేరూవలగ్నాము రమ్మానిజకృష్ణుతో జెప్పెనా వేగామెగోపూరముదిగి చిలు తావచ్చెను, అక్కారొనాకింతవు కేరట్లానెజెప్పేనూ నీనాట కథారూడూ యేవంకవచ్చునో జూపితివె చక్కెర బెట్టవుక్కేరాబెట్టెనూచిలుకారో, చల్లని నాప్రాణనాథున్ని పొడగంటివా, అందేలుగట్టెను మువ్వాలుగట్టెను చిలుకారో, ఆనంద కృష్ణమ్మ ముచ్చాటలన్ని వింటివా గంధాముపూసేను పువ్వాలు ముడిచెను చిలుకరో, పుండారికాక్షులు యేవంకవచ్చిరో జెప్పావే అక్కరో జూడుమని నేజెప్పి గోపూరమెక్కితీ, దిక్కూలుదీవూలు నాలూగురాజ్యాలు జూసీతీ దక్షిణభూమి తప్పాకతలమెత్తి జూసీతి ద్వారకాపురములో కనకగోపూరలకు నెక్కితి అభిషేకపూజలు జేసేటివారిజూసితీ నవ్వూచువచ్చేటి నల్లబిళ్ళలవార్ని జూసితి బారూగవచ్చేటి పచ్చబిళ్ళలవార్ని జూసితీ బలరాముడు మొదలయినఘన

మైనదొరలానుజూసీతి ఆ వెనుకవచ్చేటి ద్వారపాలకులాను చూసీతి ఈ వెనుకవచ్చేటి విప్రిపాలకులాను చూసీతి శృంగారవనమూలు శ్రీకృష్ణుడూపొగడాచూపితివేగామెగోపురముదిగిఅక్కారొవచ్చితీ వసుదేవనందనుడవచ్చీ రమణీని చేకొనూచేరూవలగ్నామ రమ్మాని కృష్ణునితోచెప్పితీరూపించినీవిభునిరూపమంతానేను జెప్పేనూ ఆలిఆక పొలియూకభక్తితోగూర్చుండి వీనావె అందామైనామంచీ నీలావర్ణుని శిఖాపై పొందుగాజుటెను పారిజాతాపూలబంతులూ మంచికిరీటము మకరకుండములుబెట్టెనూ వెలలేనివజ్రాలపోగూలు బెట్టెను వెన్నాధూ బావిలిలిముత్యాల నీలాలపోగులూ నీటుగా కట్టెనపీతాంబరము వలేటుగా కృష్ణాలు అద్దంపూచెక్కిళ్లు ముద్దూలుగారూనూ అక్కరో కలవారేకులవంటి కన్నూలే అక్కరో మన్మాథుని చేతి సింగిణీవిళ్ళనీను బొమ్మలూ పంచరత్నమువంటి బరితూలకేసులు వరుసా అరటిబోదెలవంటి చక్కానితొడతీరు అక్కారొ చెరుకూ కోలలవంటి చక్కానిచేతులే అక్కారొ ఎగుభుజమ్ములతీరు ఎంత వింతలగాడెఅక్కారొ గుమగుమాయునియేటి కుంకుమా పరిమళములందీరి సందీటదండాలు జవలాతావేజాలూ మెరయుగా పచ్చాల కడియాలు ముందారముత్యాలమురుగులూ చిత్రాజతంద్రీకి ముత్యాల కంఠమాలందామూ మంటాల మొలత్రాడు జమినీఘంటాలు మొల మ్రోయుగా చందమామతోనూ సరసములాడుచు కదలేనూ ఈదూగపాడూచు ఇరువంక భామా రాయ్యగా ఆకూలు పోకాలు అతివాలూ మణచిత్యగా మణులంది కొలువులో చిన్నారీ నవ్వూలునవ్వూతూ వాసావాదులకై వర్ణించీపొగడావశమాటే హరి వాసుదేవుడో యెవ్వరోగాని తెలియూదూ నాకన్నూలకుచూడ వెన్నెలవాలేనున్నాడూ రూపించినీవిభుని రూపమెంచా మాతరమాటే లుకావలుకాగ రుక్మిణి తరమాదిమ్మెలదేనా కన్నూలుమాయుచు

మెల్లీగా మూర్ఛాలు బొందేమూ రుక్మిణినిచూచి చీలుకా కిలకిలానవ్వే
నూ అక్కారో యిటువంటి చూటాలాకెంతైన భ్రమసేరా చెలికత్తె
లందారూ గుంపులాకూడూకు నవ్వా విన్నవిన్నా వారందారూ
కేలు వెయ్య ననగన్న తల్లీయిదినీకుబుద్ధిగా దమ్మా రాచిలుకారో
యేమనిజెప్పాదు యిక నేతాళాను శ్రీకృష్ణయూరాలు కోటవాకిలిదాటి
వచ్చేరా గుణాంగునినగరలో విడుదూలనిలతు పప్పా బాలుబవ్వాగా
కూరాలూ నేతూలూ తెప్పాలుగా నావిభునీకివుల్పాలూ దెత్తురా
అంతాట గోపాలకృష్ణమ్మ వాకిటనిలచెనూ కళ్యాణీనగరాకెన్నీ ప్రాణ
నాథూడు వచ్చేనూ వ్రతమోాలుతప మోాలుపణతీరో నీకూచేకూడేనూ
వారిజనాభూలు వనితారో నీసొమ్ములాయేనూ కలకంటూాడు నీగుణ
మూలు మెల్లిగా మెచ్చుచూ సీతాంగనావాడూ అశోకవృక్షామూ
కిందానూ చింతింపుచుండాగ హనుమంతురాయూలువచ్చిరి ఆనావా
లూ తెచ్చి అతివాశోకము దానుమాన్పెనూ అజాగేతనవిభుని తెచ్చి
తనప్రాణామిస్త్రిని చిలుకారమ్మని అక్కూనా ముకూనా చేర్చెను
చిలుకారమ్మానిభమిడీపంజరమూలోనుంచేనూ చెరుకులు ఫలమూలు
తెచ్చిచిలుకానీకిచ్చేనూ భీష్మామహారాజుఅంతఃపురమ్ములో కొచ్చేనూ
పేరింటాళ్లలాదకన్యాకు శృంగారించూడి సంపెంగతైలాన సొంపూతె
శిరసూఅంటేరి గంధాముఅటకాతిబెట్టి జలకాలార్చేరి సోగాకన్నుల
మంచీ తీరుగా కాటూకాదిర్చేరి తీరుగా కస్తూరితిలకాము నడుటా
దీర్చేరి గుమగుమామనియేటి కుంకుమా పరిమళముదీరి పసిడీపువ్వులం
చీరమొలకబోసివేగగట్టిరీ, చిత్రాజుతల్లికి ముత్యాలరవికాతొడగిరీము
త్యాలముడిమీాదరత్నాలరవ్వదాపిరీ ఎక్కువైనామంచీ పేడువారపుసొ
మ్ములినంపిరీ, శృంగారించూకు రుక్మిణినిదోడూకు కదలిరీ, గౌరిదేవి
పూజ ఘుంమూాగశాయూ రుక్మిణీ శ్రీకృష్ణమూర్తినిదలచూచుపార్వతికి
మొక్కుచూ దేశాధిరాజూలు చూడగకో వెలకువెళ్లెనూ గౌరిదేవిని
దెచ్చికనకంపుగద్దెపైనుంచీ అతిభక్తితోడుత దేవినిపూజింపదొడగేను

రుక్మిణి గౌరిని ప్రార్థించుట.

ఉ. నమ్మితినామనంబున సనాతనులైన యుమా మహేశులన్
మిమ్ముబురాణదంపతుల మేలుభజింతుగదమ్మ మేటి పె
ద్దమ్మ దయాంబురాశి వినగదమ్మ హరింబతిసేయుమమ్మనిన్
నమ్మినవారి కెన్నటికి నాశము లేదుగదమ్మ యీశ్వరీ.

ఆకులుపోకాలు రుక్మిణిదోసిట బోసిరి మల్లెలి మొల్లాలరుక్మిణి దేవిని పూజించెను భక్తితో సాష్టాంగ దండముగారికి బెట్టెను తిరిగి మళ్ళేను వేగ రాజులనందర్ని చూచుచు, శ్రీకృష్ణరాయూలు కానరాకపోయెచిలుకాకో యీకణముదప్పితే శిశుపాలు నీపాలుఅవుదూనే అనిరుక్మిణితాను చింతించి నడచూచురాగాను దేశాధిరాజులు చూచి మూర్ఛాలుజెందిరపొంగుచును శిశుపాలూడునవ్వూచు నిలచెను దేశాధిరాజులకు వర్ణించ తరముగాకాను భీష్మానుమహారాజరుక్మాంగుడూ చూచు చుండగా శ్రీకృష్ణరాయూలు తేతెంచి దేవిని దీసూకూ బంగారురథముపై రుక్మిణీయుంచూకుకదలేను రథముచూచిశిశుపాలుడు తనతల వంచెనుశంఖామును పూరించి శ్రీకృష్ణరాయూలుకదలిరేవెనుకా ముందార పదివేలరాజులు రాగాను అంచంచాల అడుగూలు బెట్టుచు నడుచూచు రాజూల నామములుగుచ్చి రుక్మిణితో జెప్పూచు కంచు రథమూయెక్కి కాంతారో మీయన్న వచ్చెనె వాడిమీానము నేను గొరికి పంపింతూను చూడుమీా వెండిరథమూయెక్కి శిశుపాలుడూ వచ్చె చూచుచు దేశాధిరాజులుచూడగ వీడితలల తుంతూను దశవిశ రాజులగెల్వాగలేకా వారునిలచి అధాన్ ముగోరుగాగ రుక్మాంగుడూ తానునడచెను బలరాముడూవచ్చి సేనలందరి పారదోలగా సభ రాజుల చూచి శిశుపాలూడూ తానుబలికేను

ఏమయ్య సఖులార మిమ్మునమ్మి జవరాలిగోలిపోతి నాభామనీ దెచ్చి నాకియ్యకున్నారు ప్రాణములనిలవలేను సతినినేడి ప్రాణధారణ ముకంటెను భూమిపైప్రాణిలుట మేలూ నాసతిని యెత్తుకొనిపోవుచున్నాడు వీడెంతసామంతుడో దైవమా చుట్టుకున్నమీరుండ గొల్లవాడెచట నుండివచ్చి యెత్తుకపోయెనే మితిలేని గోపకాంతలు యుండగాతాను క్రొవ్వేనేగోపాలుడూ కలకాలంబూని యొకపండుతినే చిలుకావిధం బాయెను యేమయ్యాసఖులార మిమునమ్మి జవరాలిగోలుపోతి.

అనిశిశుపాలుడూ దుఃఖించుచుతూతాను మళ్ళేను అప్సరస లాడాగపుష్ప్యాలవానాగురిసేను ద్వారకాపురమందు నగరవాకిడారల చేరి ఎదురూగ సేనాలు జల్లిరిహారతిచ్చీరి రుక్మిణీసి అంతఃపురమ్ములో నుంచీరి దిక్కూలవారికి దేవూని పెండ్లికిరమ్మాని ఎల్లుండీ లగ్నము రమ్మాని శుభలేఖవ్రాసిరి కలకంఠుడవ్వాడు గౌరితో గూడివచ్చెను పద్మాసంభవుడు సారస్వతీతో గూడివచ్చెను చెలికత్తెలందారు వేణేలు పుస్తాకంబూలూ కొల్లలుగాబళ్ల ధనమూలు బట్టూకువచ్చీరి చక్రా గద్వారాకపురమంతరాజూలునిండీభీష్మాక మహారాజు తనసతితో గూడివచ్చెను అంతఃపురమ్మూలో కాంతాలందారు గూడుగూ సంపెంగ తైలాన సొంపూతో శిరస్నానంటిరి గంధాముఅటకాలి పన్నీరుతో జలకములార్చి కురులూచిక్కులుదీసి పువ్వులు మల్లెలుముడిచీరి సొగా కన్నులమంచిదీకైనా కాటుకాదీర్చిరితీకైనా కస్తూరీతిలకామునుదుటా దీర్చిరి పట్టుపీతాంబ్రాము మొలగబోసి వేకగట్టిరి వైభోగచెలయూకు వైడూర్య పురవికా దొడగీరి ముత్యాలముక్కిమీాద రత్నాలకవ్వాలు దాపీరి ఎక్కువైన యేడువారాల సొమ్ములనుంచీరి ఘుమఘుమమని యేటి కుంకూమపరిమళమలదిదీకి గోరేదేపిని దెచ్చి కనకంపు గద్దైపై నుంచీరి ఆకలూబోకాలు ఉచ్చూకుని విభునిగా నేను గా కోరితి కొడుకు

లకూతుళ్ళనిమ్మాని గారికి మ్రొక్కెనుగా నవ్వుచూ సారస్వతి రుక్మిణితో దాబలికేను విప్రుణ్ని బరమా కృష్ణున్ని చి గాగొండిపి అనివారుపలుకాగ నవ్వుచూ తలవంచేనుగా భీష్మకమహారాజు అంతఃపురిలోకివచ్చేను కన్యానుదోడూకరమ్మనివారితో జెప్పేను సజ్జా బ్రాబోసికన్యానుగంప లోనుంచిరీ భీష్మకమహారాజు తపసారగూడివిలచేను శ్రీకృష్ణమూర్తికి కాళ్లుగడగీధారబోసెనుగా రుక్మిణీచే ప్రీతిగ సామాంర్పించేనుగా అప్సరసలాడాగ దుంధుభులు మ్రోయుగ కృష్ణుడూ రుక్మిణిదేవి నీకళ్యాణమాడేను మనముగా వచ్చినవారివరనాతో కట్నాలిచ్చిరీ పతితానుగూడ సంతోషమునవారు వెళ్ళిరీ సిగ్గుబాడిశిశుపాలుడు తనతలవంచేనుగా వెరువాకుమనచెప్పి గట్టిగమనచెంతబట్టెను రుక్మాంగుడి పంతాములన్నిసిడుకాసాక్కేనుగా గుంపూలుగూడుకు పేరంట్రాండు సొంపుతో పాడుతూవచ్చిరో కళ్లు చేతవట్టనా పంకాజనాభూమీద సుంకూలు జరిపిరి అచ్చాట నాగవల్లి యమునా జేస్సిరి నాగవల్లికుత్తిగంటు మెడగట్టిరి తల్లిదగ్గిడికి రుక్మిణీదేవి మ్రొక్కేనుగా కన్నీరుదెచ్చుకోని కౌగలించినారు బలికిరీ కన్నతల్లిని నీవు వగవాక దేటికమ్మారో మేముధన్యుల మైతి కృష్ణుడల్లుడుకాగానుగా కన్నతల్లి మ్రొక్కి కన్నీరు దెచ్చూకొకు వగచేముగా కన్నతల్లినినీవు వగవాకెధన్యురాలమైతిమీ అనిచెప్పి కన్యాకు తేమరుతమపట్నానుగా కన్నతల్లికి మ్రొక్కి కన్నీరు దెచ్చూకొకు వగచేనుగా తన్నతల్లినిముకువెళ్లిరీ రుక్మిణిగూడుకూ సంతోషమునాయుండిరీ ఈపాటయెవ్వరైన పాడిన విన్నాను కృష్ణుడుఅష్టఐశ్వర్యములు ఇష్టసంపదలూ యిచ్చ్బుగా కన్యకలు యీపాట పాడిన విన్నవారికి కళ్యాణమౌనని రుక్మిణితాను బలికేనుగా.

సంపూర్ణము.

పేపరుషన్లయి హైపాస్ట్. ఇ. జి. నెం. 94.
ప్రింసుకేపాసు, రాజమండ్రి. కా. 2500 లు. ఇ. జి. నెం. 106

శ్రీరస్తు

స్త్రీల కత్యంతోపయుక్తమగునటుల

ప్రాచీన కవిపుంగవులచే రచియింపఁబడిన

వరదరాజు పెండ్లిపాట

పబ్లిషరు:

కప్రా అచ్చయ్య అండ్ సన్సు

ఈశ్వరా బుక్కుడిపో,

రాజమండ్రి.

శ్రీ విక్టోరియా ముద్రాలయమున

ముద్రింపబడియె

1937

వెల 0—1—0

2

శ్రీరస్తు.

వరదరాజు పెండ్లిపాట

వాణీదేవిమదినిదలతు వరదరాజు బ్రస్తుతింతు చారుమతిని దల
తు సప్తసాగరమ్మునా కంచివరదరాజు మీాదనుంచి పాటసకలకీర్తి
యంచగనుమనపాట ఎంచిపాడరే కవులకెల్లమేటియయి కాళిదాసు మది
నిదలతు కార్యంముకర్తయైన స్వామిదలచెదా పెక్కుసూర్యమండలము
లు నొక్కచోటపొడిచినట్లు చక్కనీవరదరాజు చాయలెట్టివో భుజా
శంఖుచక్రాములు ధగాధగామెరయగాను పరగరెండువేలుస్త్రీలుపరిచా
రులూ అంతసముద్రాని తనయహంస గమనాపేరుందేవి నొవ్వాపెరుగు
చుండె తనమందిరమ్మునా తుమ్మెదాగుంపుల నంగతోయజాక్షి కురుల
నంగ శింగిణీవిండ్లబొమ్మలు చెలియబొమ్మలు చెలియతామరజుట్లు శేఖ
రించినట్టికర్మ ఉర్వెఅరటిస్తంభాలు అతివతొడలునూ చుక్కలేసాగరము
లు సూర్యచంద్రాలవిందు అక్కజముగ వియ్యమందె అతివకనులతో
పొన్నపూలుకోయుటాకు పోదమనుచు చెలులుగూడ రాడపడుచుని పి
లుతమనిరి రమణులందరూ కుందరదన తల్లివద్దకోమలాంగి వుండగాను
కన్నుసన్న జేసిపిల్చె కాంతవక్కతె కేళించినవ్విఅపుడుకేరిడె నవ్వుముద్దు
పెట్టి పూలుగొయ్యబోదువా పువ్వుబోణిరో రాణివాసమెల్లవిడిచి రమ
ణితోట్లవెంటనేగ భావ్యమా ఇదినీకు పద్మలోచనా అనుచు తల్లిగారవిం
చ వినకనాపేరుందేవి కొంగుగట్టెనవతహాలన్ని పారజల్లెనూ ఘల్లుఘల్లు
మనుచుతనగజ్జెలందెలు రవముసేయ మెల్లగహారమూాలు మ్రోగుచుం
డెను తరుణిచేరుచుక్కబొట్టు నుదుటనాట్యమూలుసేయ కొప్పునముడి
చిన పూలదండ గునిసియాడెను కన్యకాదిగులుజెంది జాలిపడ్డచందమున
తల్లిచేరదీసిఅపుడు పోరువమానేనూ తల్లిగర్భమపుడు కరిగి తనయనప్పు
డెత్తుకొని పూలుగోయబోవువాని బుజ్జగించెనూ పన్నీటజలకమాడిచెం
గావిచీరగట్టె వన్నెమీర జడవేసె వనితవక్కతే వారంపు సొమ్ము
దెచ్చి భామరమ్మనిపిలచి । నీటుగాను శృంగారించె బోటివక్కతే

ి దెచ్చి సఖియ రమ్మాని పిలిచి వెండివలెను చలిదిబెట్టె సారంపు చలిది దెచ్చి సఖియ రమ్మానిపిలిచి వెండివలెను చలిదినే బెట్టె వెలదికరమునాపసిడి పావాలుదొడిగి పసిడికుండచేతబట్టి తీసుక చ నుదెంచె నతివనిందువదనలూ ఆ తిరుద్రివీణఅతివలంతామీటగాను తత్తగావించి తరుణులందరూ నన్నపూలనురటిగాలి సఖియలంతావిస రుగాను కందరదనచేతులెత్తె గుణసియాడగా ఆడగానెఅంతలోను అపు డుకంచివరద జు బోటివచ్చెఅనుచు పొంచిజూచెను ఇంతచక్కదనము గల ఇందువదన ఎవ్వరనుచు కనులతోటి మన్మధూని కాంతజూచెనే చూడగానెఅంతలోను సు దరీ చెలులగూడి మగువలంతకలసి తమమం దిరమునికరిగిరి అతివల త నిలువగాను అందమూగలేచివచ్చిచందనంపు కొలనిలోకి చవుకలించిరీ వారుతీర్థములుజేసి తేమను బుజ్జగింతమనుచు వనరుగాపారుటాకులు కోసుకొనరే ఒల్లనీఅరటాకులు ఒకరుపెట్టెరకము ల దు మొల్లగంధీముద్ద జేసినొప్పుగీదరే పోకపాత్తిళ్ళుపరచి పొలతిపెట్టు జలములందున్నై వేద్యములుజేసి రానేలతలందరూ కరములూ కడుగుకొ ని కర్పూరంపు తాంబూలములు అతివకొక్కవిరిబోణి మడచియిచ్చెను బొడ్డెమల్లెలూదెచ్చి అందముగపాన్పుపరచి ఇందుముఖు ఇచ్చోట ఉం చిర దరూ చలేమడూగనుక రాచపడుచుయ చు యడిగినాము తగిన బహుమతియ్యవమ్మ పేరుందేవమ్మా నవ్వీపేరుందేవియపుడు నళినాక్షు లానెల్ల భాగాల మాడలూ పంచిపెట్టునూ కొలువుచాలించిలేచి పోద మనును పొన్ననూయినీళ్ళలోనికిచనిరా భామలందరూ ఒక్కపాద్రిడుఉం దమ చు ఒక్కఆటఆడమనుచు అతివలంతపొన్న మానునీడకరిగిరీ వర ద జుకరుణచేత పొన్నపూలుకోయుచుండ గూడలానునిండెనమ్మ కొ మ్మలకప్పుడూ బుజబుజారేకులనుచు కోమలాంగులాడుకొనిరి నాలుగు స్తంభాలఆటలాడిరీ ఆడగానె అంతలోను కంచివరద రాజువచ్చి బోటివ చ్చెనుఅనుచు పొంచిచూచెను పట్టుపట్టెమొలనుజుట్టె బంగారు చిక్కట మున వనితమొలనుజుట్టె కంచివరదుడప్పుడూ చంద్రికావిగుడ్డ చెన్నమ రగానెడుంచి ముత్యాలచేల్ల నామొఖముతూగునూకర్ణమూలచవుకమ్రోగు గుచుండెనూఒప్పేటికౌస్తుభా వీణకంఠహారములూ చిలుకతాళి చంక తాళి మెలమిదాల్చెనూ పరుగునా చనుదెంచి భామమెదుట నిల

చుండి చుకచాచి బెదరించె సఖియలందర్ని అనుచు బెదరించగానె అతివ లంతవణకుకొనుచు నీళ్ళలోకిచని రాభామలందరు పోదురే పణతులార పొన్నపూలు సుంకమీక యేపుమీర మావనము కేలవస్తిరిగూడకొక్క మాడయిచ్చి భామచనుడెంచుమంటె పసిడిబొమ్మ కోపమేల పణతినీకు గొప్పకండ్లవరదరాజు ధిక్కరించిచూడగానె అతివలంతపొన్నమాను నీడకరిగిరీ అప్పుడాపేరుందేవి కప్పుకొనుచు పయిటచెంగు నొప్పిదముగ బల్కె కంచివరదుతోడను మునికొప్పుమొల్లచాయ తామర్లచాయముఖము బొండుసంపెంగచాయ వనితచాయ పలుకుపలుకు తేనే ధారలొలుకగానె చిలుకపలుకు కలికిమోవి కంఠస్తానవం కానవచ్చెను నూడ పుచ్చుకొనాలేవు రూకపుచ్చుకొనాలేవు మానితనకారాగి గాసుకొందువటర రమణసుంకరీ యింతపోతరంపు మాటలేల జాడజూచి వనములోకి జాణఅరుగురా జాణవునీవుగనుక సమరతాడ లేదుగనుక జాడకట్టి వచ్చినారు జాణవంటువా వనితజేబులోనువున్న జాలివానుసగముయిస్తె జాడలేదు అనుచువనములోకి అరిగెదా కలికి చిలుకనెత్తికొని కంచిపురము కరుగవనె వెలదులార మీరుచనరే వేగరమునా శనివారమ్మ అని వనాభోజనముకోస్తె ఘనముజేసి వోరియింత ఘాతుజేతువా కోసినావు పువ్వులన్ని కోమలి సారజల్లుకొని పుత్తడిబొమ్మ అప్పునచిక్కపడెను అటైతొలకరిమెరుపు హంసనడక లేడిచూపుకలికె చిలుకల కాంతివనము తొలకరించెను మచ్చుక తి చిక్కుపడక మరివేగరమ్మన బోయిచెలులతోనుగల్చుకొనెను చంద్రివదనా తమగూడలోనిపువ్వులు తరుణిగూడలోనెపోసి భయముపడిగావించిరా నన్నుతాంగిని కుంజణమ్మఅచ్చోటకొమతనెదురువచ్చెననుచు చెప్పవద్దనుచు పంతమ్ములాడిరి ఆకాంతలెల్ల గూడి యేకాంతమాడుకొనిరి అందరూకలిసి వారుఅరిగిరప్పుడు రవికె చుట్టుచుట్టుకొనుచు రమణిశిరస్సునెత్తుకొనుచు మగువదోడ్కొని మందిరమున కరిగిరీ యెదురుగానువచ్చి తల్లిగాగలించుకొని భయముదెలిపి గారవించె నన్నుతాంగికీ ముద్దుముఖము గడిగితల్లి ముత్యాల హారాళి

చ్చి తీర్థమాడిబుజ్జగించె సన్నుతాంగిని పున్నామచందుృని బోలునీమో
ము అదియేమొవన్నెకళలు తప్పియుండెవనితనేరిస్ధివా అమ్మకుంజరమ్మ
మాకు అడ్డువచ్చెనొక్కచోట వెరచుకోలేదుఅనుచు వెలదిపలికెను త
నను ముందువదరరాజ్కు అమ్మపెళ్ళిసేయమనగ అంతధనపుకొండ మ
నసాలికొచ్చున ఆసదాశివుని బృిహ్మ ఆక్షణముపిలువనంపకూర్చె సము
దూృినిసుతను కోమలాంగినీ చనిరివారు సాగరముకు చనిరి వేగిరమున
పోయి పృియముచేసి కనకంపు పీఠబెట్టిరీ వినవోయిసముదుృిడ మనవి వే
డ్క వరద రాజులకును కన్యకా అమ్మనడగకదలి వస్త్రిమీ నయనుకూడ
లేదుగినుక వనితచిన్న పడుచుగనుక శివునికినేడుపెల్లి చాయవచ్చునా
నిన్నటేలబట్టి వర దునీసుతను బచేసి నిణికిపుణికిన్నమింతజేయ కొరత
నున్నవాడు వట్టిమాటలాడవద్దు నిటలాు స్థకోట్లపవద్దు చిత్తమెరిగి పెం
డ్లికాయత్తపడుడీ మాసాలలో కెల్లానఖ ము నీసు వైశాఖమాస పంచ
మ్మినాడు మగువపెండ్లిలగ్నం నిశ్చయంబుజేసి రమణికిపుడు బుజ్జగించి
నిర్భయముగ కంచపురము స్థలముకరిగిరీ మూడుకోట్లపనుగూలు భదృి
గజములు నాభిమాణిక్యాము నాలుగుదిక్కులమెరయగాను పక్షివాహ
నంబురూపు డెక్కెముదమునా గరుడపచ్చలపల్లకీలో కామాక్షమ్మమె
క్కెనపుడు గరుడవాహనంబుయెక్కె కంచివరదుడు నిబ్బరముగ అంత
గలసి సాగరముతర్లి గాగ సకలసురలు మోదమంది వచ్చిరప్పుడు ఆ
కాసమంత పందిళ్ళువేయగాను భూమిలంత అరుగులే బాగవేసిరి గుచ్చి
నముత్యాల తోరణంబులేగట్టి గుచ్చనీముత్యాలు పళ్లెరముల నుంచిరి
మరునాడుదయమందు మరుజాముపొృద్దువేళ హరికి వరదులాకు తీర్థ
ములనుబోసిరీ కన్యకపుడు శృంగారించి స్వామిసన్నిధినిఉంచి పెండ్లి కొ
డుకు నెదురుకొనిరి పృియముతోడనూ జీలకరృి బెల్లము చేడియ శిర
స్సున ఉంచవరదరాజు శిరస్సునవనిత ఉంచెను అగ్నిహోతుృిసాక్షి గా
ను అతివను పరిణయంబు జేసి అగ్నిసాక్షి పాృిమాణమ్మ
వా రు జే సి రీ అ వ రం జి తా ళి బొ ట్టు ఆ గ ల క్ష్మి మో ము న

బెట్టి కళలుమీర కాంతచ దు్రినికళలుదేరెనూ। కనకంపు పళ్లెరముల ఘనమయినముత్యాలు అమరంగతలంబ్రాలు అపుడుబోసిరి। అలసిపా లసితలంబ్రాలు హర్షమొప్పగానెబోసి। అఖిలబ్రహ్మాదినములు ఆది ఋషులయో। లాజహోమమువేల్చి రమణియపుడుబూజాగించి పువ్వు లుబుక్క వసంతమాడె కంచివరదుడూ। బంగరపు పళ్లెములో పా లునెయ్యిదెచ్చియుంచి అప్పగించె వరదులాకు మెప్పుతోడనూ లబాల హస్తిమ్ముపాలల్లోనెవుంచి అప్పగించిరి కామాక్షమ్మకు మెప్పుతోడను నామనవిచేకొమ్మి నాసుతనుయేలుకొమ్మ చేకొమ్మనుచు సుతనుచేతి కి చ్చిరి ద్వారమందు నిలుచున్న మామగారికి మొ్రొక్కి భామనంపుమను చువారు పయినమ్ముజేసిరి పుట్టి మూడునాళ్లులేను పాలతినత్త వాడకం చిత్తమెరిగినీపనులు చేయనేర్చునా వింటి కామాక్షమ్మ అతను అన్న మాటకువిని ఊరకుంటనీకు అదిఉచిత మాతల్లి మరుగుచిన్నదాన్ని తన యఅని పంపరేమొ తల్లికంటె మారుతల్లిని తనయనంపుడీ శ్రీవెంకటా చలా శ్రీపతిప్పుడలిగినాడు అతివనంపకు ఓమనకు అదిఉచితమా కౌ గలించి నాసుతను గారవించి ముద్దుబెట్టి పూలుకొయబోయి విభుని పా లతిదెస్తివా కలశదుంప వడినివుంచి చందనంపు బొమ్మఉంచి తెల్లవరిబి య్యంవండి నిండఉంచిరి పసుపుకుంకమ్ముచాలపణతివడినేడ చి పల్లలరా సులు బళ్లతోనెవెంటదోలిరి మూడుకోట్లఏనుగూలు ముప్పయికోట్ల అ శ్వమూలు పదికోట్లఏనుగులు భద్రిగజములు నాభిమాణిక్యమూనునా లుగుదిక్కుల మెరయుగాను పక్షివాహానంబు రూపునెక్కె భ్రిమయగా గరుడపచ్చలపల్లకెక్కి కామాక్షమ్మతాను గరుడ వాహానంబుయెక్కి కంచికరిగె వరదుడు తలుపూలువేయించి పేరూరుజెప్పించి ఆశీర్వచనము చేసి అక్షంతలిచ్చిరి వచ్చినబంధుగులందరికిని వరున కట్నాలిచ్చి విం దుజేసి వారినగరి పొందుకంపిరి బంగరంపు మేడలోను పసిడిపాన్పుల మీద అందమూగపాన్పుపరచిరపుడు వరదకూ పన్నీరుఅత్తరూపాన్పు పయిని చిలాకించి మల్లెవిరజాజులూ సంపెంగలు జల్లిరి బొంగరంపు లావే పణతీ నీవువేగ రావే కామినీ శోభరావె కలికిరావే

సుంకరీడుతోటి నీవుజూదమాడి ఓడితీవె అంతధనము గెల్చుకోవె ఇందువదనా పచ్చియాకు పోకలును పంసుతెల్ల నాకులూను తాంబూలమేసి రా దంపతులిద్దరూ కోర్కెతోను లింగంపల్లి గోపయారాముపేరకరుణ కలిగియుంచెచాల కంచివరదుడూ॥

శ్రీకంచివరదరాజు పెండ్లిపాట సమాప్తము.

శ్రీరస్తు

—అశ్వత్థ ప్రదక్షిణం—

విష్ణుగ్రామామందు కృష్ణమ్మబుట్టె రాజీవలోచనుడు రావిగా వించె కూర్మమ్మతో కుదురాయెనాని అశ్వద్ధుడశ్వద్ధల్లో గుబ్బటిల్లె వేదమ్ములనియేటి వేళ్లుగలరావి మోక్షమ్ములనియేటి మొగ్గల్లరావి శ్రీకృష్ణుడనియేటి చిగుళ్ళరావి అచ్యుతుండనియేటి ఆకులారావి కమల నాభుడనియేటి కాయలారావి పద్మనాభుడనియేటి పండుల్లగుంపు డుసంపూర్ణమయినిండున్నరావి చిలుకలు కోవిలలు బకముల్లగుంపు మెప్పుడుఅశ్వద్ధంబుపై నాడుచుండు పక్షిజాతులెపుడు వృక్షంబుమీద అట్లె ఆడుచుండు ఆరావిమీద మూడువేలవిద్వాంసులా రావిక్రింద నాలిపురాణాలు చదివేటివారు పదివేలవిద్వాంసులా రావిక్రింద భక్తిపురాణాలు చదివేటివారు ఋగ్వేద యజుర్వేద సామవేదములును అరుణాలుచదివేటిఘనపాఠకూలు విద్వాంసులందరూ విచారింపుచును ఈరావిప్రదక్షిణం ఇదియెట్టిదనిరి భక్తితో రావి కర్తవ్యమిచ్చినను విద్వాంసులమధ్యను పుట్టినదిరావి కోటానుపాపములు బాపునురావి ఇదియెట్టిదనిమీరుఅడిగితీరయిన పాడినావిన్నాను బాపములుబోను గొడ్రాలువిన్నాను కొడుకులను గనును బ్రాహ్మణుడువింటేను యజ్ఞమ్ముచేయూ రాజులువింటెను రాజ్యకర్తగును కోమటివింటేను కోటీశ్వరుండగును శూద్రులూవింటేను శుభముచేకూరు కన్యలువింటెను కళ్యాణమవును బ్రహ్మచారివింటే గృహస్తుడగునూ పుణ్యస్త్రీకయితే సంతానంకలుగు నమ్మిఉన్నామయ్యానవ

సీతచోర। అన్నిదిక్కుల నన్ను అంపకుమితండ్రి పాదాలు అయినా ను పట్టివున్నాను। కృష్ణజేకృష్ణజేకృష్ణజేకృష్ణమ్మదలతు రామజేరామజేర ఘు రామదలతు । యిహాపరాదులుమాకు యిచ్చిరక్షించు। బంధువుల దురితములు బాపిరక్షించు । నాచింతయెడబాపు యేచింతలేక—

వ॥ అశ్వద్ధనారాయణాతండ్రి యేడాదికి మూడుమాట్లు కాశికి వెళ్ళివస్తావుగనుక అందులోనొకసారి ఫలంనాకు యిచ్చి రక్షించు.

మంగళహారతులు

మంగళం॥ ధీరునకు నబ్ధిగంభీరునకు దుష్టసంహారునకు ఘనమణి హారునకును హారకర్పూర నీహారహారపటీరతారాళికీర్తి విస్తారునకును॥ మం॥ మంగళమురామునకు హితశుభధామునకు మంగళముసీతా సమన్వితునకు ॥మం॥ మంగళము సురమకుట మణీకలితపాదునకు మంగళము శ్రీరాబ్ధిమందిరునకు ॥జయ॥ ఆద్యునకు బ్రహ్మాది వేద్యునకు దుర్మదా భేద్యునకు భవరుజావైద్యునకు సర్వపాపహరునకు సద్యఃఫలప్రదున కాద్యంత రహితునకు విద్యావివేకా జనహృద్యునకు ॥జయ॥ జైత్రునకు పౌమిత్రునకు భక్తవన చైత్రునకు నవపద్మ నేత్రునకును మిత్రవంశాబ్ధి సన్మిత్రునకు సురవినుతపాత్రునకు జగదవని సూత్రునకును ॥జయమంగళం నిత్య॥

శ్రీరంగమణికిని శ్రితకల్పవల్లికిని చిత్తజుని తల్లికిని శ్రీసతికినీ। నానారీశిరోమణికి నవపద్మపాణికి నన్నేలు శ్రీరంగ నాంచారుకు ॥జయమంగళం భుగభుగను మెరయు కర్పూరంపు పరిమళము ముదముగను జవాది మేననలది। అగణితంబైనట్టి హారములు ధరియించి నగుచున్న శ్రీరంగనాంచారునకు ॥జ॥ కోటలేడును చుట్టు కోనేరులు నూటారు నాటుకొని కావేరి నడుమనున్న నాటకుడు శ్రీరంగనాధువక్షమునందు నటియించను శ్రీరంగ నాంచారుకు ॥జ। 2 ॥ బంగారు పళ్లెములో భాసిల్లునవరత్న శృంగారమయిన మంగళహారతిఅంగీకరించి మాకఖిలసంపద లొసంగురంగయిన శ్రీరంగ నాంచారుకు జయమం॥3

సంపూర్ణము.

శ్రీరస్తు

స్త్రీల కత్యంతోపయుక్తమగునటుల

ప్రాచీన కవిపుంగవులచే రచియింపఁబడిన

శాంతా కళ్యాణము

పబ్లిషరు:

కర్రా అచ్చయ్య అండ్ సన్సు

ఈశ్వరా బుక్కుడిపో,

రాజమండ్రి.

శ్రీ విక్టోరియా ముద్రాలయమున

ముద్రింపబడియె

1937

వెల 0—1—0

శ్రీరస్తు.

శాంతాకల్యాణము

శ్రీరామునుహిమలంత సృష్టిలోపల వెలయుచుభేరీలు మ్రోగుచుండెసంతానములేఁ దనతండ్రిచేసినతపస్సుధరణిపై మ్రోగుచుండె భరతసామిత్రియానందముగ భేరీలకీర్తిగాపలికెరచన శాంతనుదెచ్చియు ఋషులుదెచ్చినరీతి జగతిలోమ్రోగుచుండె శాంతనుపెంచియు దశరథపుత్రికయనిరి కౌసల్యకూతురు గారాలపట్టియనిరి పసిడిబొమ్మలుకుందనపుతలుకులనిరి పదికోట్లమాణిక్యాలు ఆపణతిసొమ్ములనిరి భమిడిసీల్లుంచిన జలతారుచీరలనిరి పదికోట్లచెలికత్తెలుః ఆపణతిని గొలుచుచుండె చెలికత్తెలతో ఆశాంత ఆడుచుండె కూతురని రక్షించి కుందనపుప్రతిమనెను బాలనురక్షించి బంగారుబొమ్మనెను। మాతల్లిరమ్మని ఆరాజుతొడనుంచె ఆడినచ్చితివమ్మ మేనెల్లచెమటబట్టె ముద్దుగనిలచెనుబాల ముడిసవరించుకొనెను తండ్రిచాటున బాలకిలకిల నవ్వెను పెళ్ళిప్రాయమువాంతపేమతోచెతామనెను తనయపెళ్ళిచేయ తండ్రిమనస్సునదలచెను పట్టిదీర్చిఆరాజు పణతులతో ఆడుమనెను ప్రాసతిని దలచి ప్రాణేశుడువచ్చెవేగ సతియెదురుగ వచ్చిపతిపూజచేసిదేవి హంసతూలికశయ్య ఆరాజుకూర్చుండెను కనకపళ్లెరములోన కర్పూరపువిడియంచి కౌసల్యచేవిడియందు ఘనమునఅందుకు రాజుపరిమెళవస్తువులు విపతులు స్వీకరించిరి సతినికౌగిటజేర్చుకొని సంతోషమనిబలికె కౌసల్యతో. రాజుసుతపెళ్ళిచేతమనెను పతివాక్యములువిని పణతిఆనందపడెను మనవిగలదోదేవ సతిమ్రొక్కినిలిచిపలికె లక్షణంగలశాంత లక్ష్మణునిమించియున్నది శుభలక్షణమ్ములు గలవిభుని జేర్పవలెను సూర్యచంద్రులకన్న సుతజాశతమించియుండెను వనములన్నిదిరిగి దేవరుషిని తెత్తున వేనుకళ్యాకట్నాలు కాంతకు మెరిగింపుమ సుతాభరణాలు సుందరివర్తింపదొడగె ఏబదికోట్లాబంగారము' వెలడసొమ్ములనెనునలభయికోట్లాబం

గారము నానుతోనూననెను కోటిమాణిక్యాలు కొలికితో మాత్రిమనె
వెలలేనివెయ్యేలు గజకంఠమాలలనెను , ఇంపైనపేజాల సొంపైన పో
మ్ములనెను గోమేథికమ్ములు పరకసరుపేటలనేను ఏబదిసిరసముల ము
త్యాలహారములనెను నల్లబైకోట్ల , నెలబాలవంక చంద్రహార మనె
ను దొడ్డదొడ్డముత్యాలు సారంపుతోడులనెను ఇంద్రనీలంపు సరులు
జనవాదిగోసుల వెషశుద్ధసువర్ణపుసరు , సుదతిశృంగారమనెను హె
చ్చయినవత్సలు మెడబన్నవరములనెను , అచ్చమాణిక్యాలు పచ్చలా
పతకమనేను సొపాణిముత్యాలు సూడిగమ్మనెను , దుద్దులు గొలు
సుపోచిలిఅందమనెను కనకగాజులనడుమ , ఘనకంకణములనెను మొ
గిలిపువ్వుకడియాలుముందరమురుగులనెను , సున్నంపుకెంపులు సందిటీ
దండలనెను సన్నంపుకెంపులజవ ఖిపట్టెడనెనుసన్నంపుకెంపులుముత్యా
లహారమనెను బాజిబందులుజలుగట్టిపై నభుజకీర్తులనెను అందమైనబావి
లీలు అదివేణురేఖలనెను భమిడికొప్పుగొలుసులు జడచాలంద మనెను
సలబయికోట్లబంగారము రాగిబిళ్ళలనెను సూర్యచంద్రికాంతి చూపు
గలవజ్రిమనెను చేరుచుక్కబొట్టు శతకోటివజ్రిమనెను పదికోట్లబంగా
రు పణతివడాణమనెను వన్నెగల నడుములు వజ్రిలుకట్టుమనెను తన
కంఠముల కడుమంచిచోద్యమనెను పంచనవరత్నల పావలుల అందెలు
ను పానుపట్టంబున పాదాలగొలుసులనెను పాదఅంగుళ్యాల రంగయిన
మట్టెలనెను కోటానకోట్లు బ్రిహ్మతొ గులనెను ఇంద్రిగోపలపట్టయి
పయిన రవికెలనెను చంద్రికాంతినిప్పట్టు జడతాబందులనెను పదికోట్లప
న్నగులు పణతికిఅరణమనెను అరవయికోట్లఅశ్వాలు అతివకీ అరణమనె
ను అరవై కోట్లుఅంకులాలు రాణువశాంతకి అరణమనెను పదికోట్ల పె
ట్టెలు పణతికిఅరణమనెను వెయికోట్లచెంబొల చేయింతమనెనురాజ్యం
బులోనగమురాజ్యం శాంతకనెను నీలమేటికి అయోధ్యఅరణమనెను తి
నుమాత్రిమెగాని నవతులు గలిగుండగాను సవతిమీాదను సుదతికి రా
జ్యమేమియ్యగలము ఒకటి రెండా మూడు ముగుదలని కూతురుం

టి యీమూడుగజములు యేతెంచిపోషించెను వలసితెచ్చితివిగనుకవణ
తినపోషిస్తివి అత్మగూడుకుసతికి అతివ యిట్లనిబలికెను లీలవినోదపు
కాంతులు దేవినిమించుచుండె నీదిరాజ్యము దేవునికృపను పాలించుచుం
డు సుతులుగలిగినరీతిని కాకంటసతికనెను సుతులుగలిగినమీదట సుత
కువకరాజ్యమిస్తు సతిపతులుభాషించునెడ తెల్లవారె యప్పు ఁపర వా
యిద్యంబులు చేయుచుందురు లోకులు వేగబిలచి రాజమంత్రి నారా
జు శాంతకళ్యాణమనెను కడుసంభ్రమున ఆరాజు గణపతిపూజించెను
దేవకన్యకలనందరినిబిలచి దేవరుషితేబంపెను దేవరుషి తరిలివచ్చిన త
రువాత దశరదేశ్వరు మెదుర్కొనిరి , మంగళాస్నానము శాంతకు జలక
మాడించిరి చలువపువ్వులచీర సఖియకుతల్లోత్తించిరి దివ్యాంబరచీర దీప్తి
ల్లిగట్టె దివ్యాంబరపురవిక కానిల్లదొడిగెదేవి దశరథులుయేతెంచి శాంత
చే ఫలములుంచిరి శాంతనూకొలువున చెదరిచూచె రాజు కోటిధనము
ను ఆరాజువిప్రులకు విడియంబొసంగె దశరథులదేవిని దెమ్మని దేవ
దుందుభులుమోగ్రియ దేవతలుమ్రొక్కిపలికెనపుడు దేవరుషిపాదాలు
దశరథేశులుగడిగిరి కౌసల్యదశరథులు కన్యధారోసిరపుడు సురలెల్ల దీ
వించి శుభసూత్రంగట్టిరి ముత్యాలు తలంబ్రాలు మునిశాంతశిరస్సున
నుంచిరి మాణిక్యాలు తలంబ్రాలు మహాలక్ష్మి తలబోసిరి పతిసతుల త
లంబ్రాలు చెండుబంతాడిరప్పుడు సఖియతలంబ్రాలు పొయ్య సప్త
మహారుషులునవ్విరి తనయ తలంబ్రాలుపొయ్య తల్లులానందపడిరి దేవ
రుషి చెయ్యినుంచి మాపట్టిబాలయనెను మహారాజుపలుకులకు మహా
మునిశిరస్సాంచెను అంతలోవాల్మీకి కడవలపొంగి పలికెమదిలో మహా
రాజుతనయమహారుషిదేవియనెను కౌసల్యాసుతజానకగు మీకు శాంత
యనెను అయిదుదినములపెండ్లి అతిఉత్సాహమున జేసిరి పొరిగందు
గారిపాలిన్నరాదేవి , నల్లపూసాలు కుత్తుగంటూనాతి మెడనుగట్టిరి
పందిళ్ళుమెరయగా పడతినిదండాడించిరి సకల దేవతలెల్ల దశరథులు
కట్నాలిచ్చి దశరథుల కట్నాలు అందుకొని , దేవతు లనిరి కూర్మి

గల ఋషిమేడలకీ కూతురునంపించమని మళ్ళిపంపుదాము మాకేమి
పలక వలదు అంతలో వాల్మీకు డవలిపొంగి పలికెను మునితో ఋ
ష్యశృంగుడు శాంతని ఋషిపల్లెకు పంపమనెను , మళ్లిపంపుదాము మ
హారాజునగరికను వాల్మీకిపలుకులకు వలపొంగురాజుమదిలో యింతము
నికివ్వగా మగువమెరువామెమాకు సంతానములేదన్న చింతేలమనసు
లోన మహిమీదగలిగితె మాతల్లిభాగ్యమనెను వినవయ్యా వాల్మీకు
డ వినయముచేయనేల అర్ధాంగసుతపంప అధికార మెవరిదనెను తాపం
పదలచితె తనదేవివప్పదనెను సుతకొరకై సతిమమ్మనెదురాడునేమోను
అర్ధాంగినేఅడగ మాటదెలియరాదు సుతమందిరంలోపల మసలాడి తిర
గవలెను ఋష్యశృంగుడు మానగరిసతి పతి స్థిరమాయెను పుత్రిక ఇం
తాయె పుత్రిలుదయించేను దేవలోకంజొచ్చి దేవతలు సాధించరాదు
తండ్రిచాటులబాల తనయ శిరసొంచుకొనెను చీనచీనాంబరాలసుత నే
త్రములొత్తును వగవనేటికి అమ్మ మళ్లిపంపమనెను మూలధనమునీవు
ముద్దులపాపమ్మ ధనకర్తవునీవు , మముగన్నతల్లివలెను తనపౌత్రిణవల్ల
భుని ఎత్తిభాషించగా , కెప్పవేయక ఆమునితప్పక సతినిచూచె ముని
అభమంత ఆ ా మవిన్నవించె , కనకమేడ ఋషినికడు శీఘ్రమునను-చ
వలెను అంతలోవాల్మీకివనపొందివలికెమదిలో సుతుపయిభోగములు వే
డుకలు జూడనలెను పౌత్రిణనసతిపతులమని ప్రాణసఖుడువచ్చెవేగ సతి
యెదురుగావచ్చి పతిపూజచేసెదేవి హంసతూలికశయ్య ఆరాజు కూ
ర్చుండెను కనకపల్లెగాల కర్పూరాంపు విడియమిచ్చె కౌసల్యాచే విడి
యుంఅందుకొనిరాజు అపరిమళవస్తువులు సతిపతులు స్వీకరించిరి పతిని
కౌగిటజేర్చుకొని సంతోషమున బలికెను సుతువేడుకలు చూడవలె
నని షట్బాలను రాజు పణతినెట్టుగా తాను , తపస్వికి పత్రిణతెట్ట
గా నేగుదును అతివగూడి , అతిరంతులే జేసెను పంజరమ్ములు జూ
చి పలములే ఆరగించు , పతిసేవసెయ్య పణతి యెంతకనదు రా
జ పతివచనమునను , కౌసల్య మతిసమ్మతించ , దామె స్త్రీధ
ర్మముచేత చిత్తమున , స్మరించెరుషి , స్త్రీ విలాసమున చిత్తము

న స్పర్శించెరుషి కౌసల్య కరము పట్టుకొనిరాజుకాకునామాట విను
ము మగువ నామాటలకు మెన్నడు , మారుగాని పలుకవయితి
చనువుచేసినన్ను చవకము జేసిపలికితివి , రుషిశ్రియువములకు చను
తెస్తె వనితపస్సున కాగలేము నా రుషిసేవకురుషి శాంతను , బంపితె
వుదయించు ననిరిభ్రిమలు , శుభస్యశీఘ్రిమును పతిఆనతియ్య వేగ
రాజేంద్రిమీయాజ్ఞవిని ఇతనికి ఇంతినిస్తి మరలిపంచితె మారేమి పలు
కదు , మనవికలదే దేవి మరియొక్కమాటవినుము — లలాటబిరుదు
తో మునివుగ్రితపస్సినుమ్మ ఋషిసంహారాలు మానాపతిని ప్రార్థించు
దేవి రంభశృంగారించన నవరత్నమేడనుంచి — సతినిఅనుమతి పలికినది
లోనికేగెరాజు — దేవతలుపిలిపించి దేవఋషులే రేల్చిరి సకలాఫలము
దేవఋషిమేడనుంచిరి— సంపూర్ణాఫలములు సతిపతులు దానమిచ్చిరి
కోటానకోట్లు బ్రిహ్మనభకి వేగచేయించె - యత్నకమామునీందుల
సప్తమహాఋషులు ఆరగించిరి— పంచభక్షాన్నములు పట్టిఆరగించబెట్టిరి
వింతవింతలుమేడలు సీటుగాశృంగారించిరి — భమిడితరగోళ్ళు అండజ
ములువేసిరి—మేలిమితలగుడ్డలు మెరపుటెక్కాలు అమర్చిరి—పూబోణు
లాపాన్పున పుష్పజాతులమర్చిరి అంజడ పానుపున నవత్న గొలుసు
లు అమర్చిరి—కనకకస్తూరిదీపాలు కడువేక్కతో నుంచిరి— కర్పూర
పుతాంబూలముతో కౌసల్యసుతను నగరికిపంపించెదేవిదశరథుడుఏతెంచి
నవరత్నశయ్యాజూచి సుతమందిరమ్మనుచూడ వయికుంటమనిరి- మరి
కాంతలేతెంచి ముదితకిట్లనిపలికిరి-మెరుచూచు విభుడువేగచనిరమ్మని
కాంతలందరుగూడి కౌసల్యకిట్లనిరి — కూర్మిగల ఋషిమేడకు కూతు
రునంపించమనిరి తల్లిచాటుబాల తన శిరస్సానంచుకొనెను — చీనిచీనాంబ
రాల సుతనేత్రిములొత్తెను - కాటుకలుఅంటెనని కన్నీరువత్తె తల్లీ
రోదనంచేసితె ముఖమెల్లచెందుసమ్మ మగువనీమక్కవలు మహరాజు
మీతండ్రిచూడగలిగె — అనిపల్కి కౌసల్య శృంగారంచాయగగ్గె వె
య్యేరుగాబులు పన్నీటబలమార్చెతల్లి— దివ్యాంబరపుచీర దీప్తిల్లగట్టె
సుతను-కనకాంబరపురవికె కాంతిల్లదొడగదేవి- పసిడి జిలుగులు బాగా

యినపట్టురవికెదొడగిరి పంచనవరత్నాలు బాగుగవలపోసిరి నెరలుప్పు నార్చి నెలబాలజడలల్లిరి కురులు జక్కగాదువ్వి పారుజాతములు ము డిచిరి ముఖము కలువడిదీర్చి మొగ మోహనాంగివనిరి నుదుట తిలక మొప్పగా దీర్చి కొలుకులసన్నంపుకాటుకిడిరి దొడ్డదొడ్డతొడుగులు దేవి శాంతకుదొడిగిరి ఘనమయినతొడుగులు దేవిశాంతకుదొడిగిరి ఆకులు చుట్టి తల్లిమడుపులెలందిచ్చెను సుతకు తాంబూలంబిచ్చి చూచిగౌస ల్య పలికిసుత తాంబూలంచాలు సూర్యునిమించియుండె యీమునిఏం తపుణ్యాత్ముడో ఈమగువనుపొందగలిగె కనుసోద్యపురూపు కనుదిష్టి తగిలి నన్నునీలాంబముకని నిత్యతాంబూలంవుంచిరి మేనలు ఇజారుకొం గున చలగోరశాంతకిచ్చె పచ్చలసాలువ పట్టిపాదాలకిచ్చి రంతుసాయ కమ్మ రతికేళిగృహముకరుగు మహరుషిచిత్తాన మనస్సెరిగి మసలుమ మ్మ వసంతరుతుతమసికి మనసెరిగినిలవమ్మ రుషినీకుపతిగలగ నీజన్మ సఫలమమ్మ మాతల్లినిన్ను పెంచిమాగోర్కెలీడేరె పరమపతివ్రితవమ్మ పతిపూజచేయవమ్మ కవుగలిమ్మ నీవిభుడు గగన పడిఅడుగులమ్మ వె ల్లమన్నులమీద విభుడెట్టె వినయమునకౌగిలిమ్మ సుతతియడుగును విభు డిచిరినవ్వులునవ్వునమ్మ పతిమెప్పించుకొని రతికేళిమేలమాడు హంస తూలికాశయ్య అతిసరసాలదవమ్మ పాదములొత్తవమ్మ పానములొత్తి నీవు పతినివంచవమ్మ యేకాంతమాడవిభుడు ఎవరికి ఎరిగింపరాదుమా తక్కివిరిగించవచ్చు మముగన్నతల్లివలెను అడుగడుగుకు ఆతల్లిసుతకి నవ తలుపుకుందనపుగడవేసె మహరాజసుతవెళ్ళి మహామునిమెదుట నిల చె. అర్కుడుదయించెనని ఆముని భ్రాంతిగొనెను తేటచూపుల యింతి రణినిలచె సముద్రిదుశాలిపతి దశయ్యతనతొడల గొనెను వచ్చునో రాదాయని మరితల్లడించెవిభుడు, చిరునవ్వునవ్వుచు శృంగారసతిని బిలిచె, పతియాజ్ఞపూజించి బన్నస్వరము కదలగా అడుగులు అడు

గునసతి అందెలుమోయగాను హంసనడకలఆశాంతని అందుకొని తో
నునిచె కర్పూరపుతాంబూలం కడుభక్తితోనిచ్చె సఖము కొరకుచు
తికి స్నేహామునఅందించెను బన్నస్వరములపయిట పతిజారదీయుచుం
ఆభరణములన్నియు అటుదొలగదీయుచుండె పరిమెళమ్ములుపెక్కుపా
ళ్ళపైనలిపెను పారిమెళమ్మదలగ పణతిశిరసొంచుకొనెను తపస్సులసి
మాని ధవళాయనేత్రవినుమ మమతను మరియాదగొనుమ చిత్తము
నీకొరకు రాణివాసమునకొస్తి శాంతసముఖమునకు మహరాజునగరుజే
స్తి దేవతలుబొగడదేని నన్ను పెళ్ళాడితి పంచపరమాన్నములు కౌసల
వడ్డిస్తె ఆరగిస్తి రుషిపల్లెఅనగాను జడుపేలయింతి నీకుఒచిలుకలకొ
భావించిపలుకునాతొ విభుడుపార్ధనవిని ఇంతిశీఘ్రినలేచె కౌసల్యప
నరీతి పతియెదుటనిలిచె బాలపచ్చలపువ్వుల సురటిచాలగవిశరె ము
తికె అతివసురటిబట్టాగ ఆత్మలోనవ్వుకొనె సురటేలబట్టెవు సుదతి నీ
య్యి కందదటవే నాకశిముకరదగ రముబదదవె నీకరముకందితే కౌ
సల్యచూచిఓర్వదనెను అనుచునొచ్చుకుంటు విభుడు తొడపై చేర్చుకొ
నెను బంతులాడుదామని బంతులందుకొనెను బంతులందుకొని బంజర
మ్ములే అడ్డుకొనెను దేవరుషిచే దగ్గరగెలిపించె విభుడు తనకర్పూర
తాంబూలం యాకాంతపుక్కిళ్ళయు తెల్లవారగనచ్చె దేవిశయనింతమ
నెను అరుణోదయమాయె తపస్సుమోసమెుచ్చె దశరథులకడకేగిదేవత
లిట్లనిరి తెలివిచాలదురుషికివేగదెల్పుమనిరి శృంగారపుమోహన చిక్కి
ఉన్నవాడు శీఘ్రినలేపమనిరి దేవతలపలుకురకు దశరథులు నవ్వుకొనిరి
నాట్యకన్యలబెట్టి నగరుమోగించెనపుడు తుంబుర నారదులు సాధదుం
దుభులు మోగ్రియగ అంతలోదేవరుషి అంతమేలుగాంచెయెదురొమ్మ
పైబూని మెల్లంగదించె రుషివరో అలకమాతప్పుగాయనెను మదినిబీ
రు రవికెలుతొడిగి మమ్ముకరుణించుమనెను రుష్యశృంగు రా
రుషులు చేతులొగ్గిరంత నవరత్న పీటలు మహరాజు పంపించి
అనంతవూష్న వుదకములు తగువుంచిరి కొలనుకు యేతెం

తునని గొబ్బుననడిచెరుషిమారుషి వెంటనేమహామునులు చనుదెంచిరి అంతటమహారాజు మనములు తెల్పుకొనిరి మూడుదినములు ముదమొ ప్పమజ్జిగలును గావించియుంచినాము యమునతీరమువీాద ఏతెంచ రాజు సంగతులేగాని గతిమాకుగానరాదు అనుచు పల్కుచువారు అంత తీరమునకు రుషి నతనితలపుతో మనిదిల్లు సంతోషచిత్తుడాలోను తల్లె తెంచి బాలనుపరీక్షించిరి చలవచీరెను చూచినవ్వుకొనిరి మహారుషీమ కృవచెల్లించెనేడు వారిపలుకులువిని తనశిరస్సాంచుకొనెను మాతల్లిసి గ్గెల మమ్ముకరుణించవమ్మంఅల్లుని గూతురుకి అదేతొట్టమర్చెను ప సిడితొట్టెలలోను పడతిని పవళింపపెట్టె తల్లినిద్రించుడి తల్లిచేమూచి పాడెనపుడు పరిమళమ్మును పైజల్లుచుండె తల్లిసురటిచేతబట్టి సుమిత్రి విసరుచుండె నగరికిమెపుడు నలుగురు పరమరుషినేత్రములు భావించె నెప్పుడు చూతువేకుదజామునకాని వెన్నడు ధర్మసంతాన నాడులకుదా ళలేనని మోహములజిక్కి మిగిలిమేడలోను కలహంసశయ్యపై వేదరు షికూర్చుండ వెలదిరమ్మనిపిలిచెను హారములుకదలగ సేవించితిని బన్న స్వరములపైట పతిజారదీయుండెను యాభరణములన్నియును అటుదొ లగదొర్లియుచుండెను పరిమెళమ్ములుపెక్కుపాలిళ్లపయి ననుపుచుండు పరిమయిమ్లు అందుభారవిరచిర స్పాంచితితామతప్పాంచగతప శాంత మేలుకొనును తాశహ్వారాలని గ్రిక్కున శాంతనపేరు యింత విరహా గ్నిపొందు విభుడుదలపోయుచుండె భానుడుగ్రుంకెను మహారాజు కొ లువుచాలించివచ్చి స్నానసంధ్యలనార్చి సరగునఆరగించి శాంతపతి పంచ భక్ష్యాన్నములు పళ్లెమునసుంచుదురు ఆరతిమ్మనితల్లి అతివకుయిట్లనిప లికె దిట్టతనమునహించుకొని దీభమె నిలుపవమ్మదిట్టతనములు ఒహిం చుకొన్న నాతిగావినసు శాంతతాభుజించెను మేడకుపుతికాపుచేయించి సు తుక శృంగారముచాయగలిగె వెయ్యేరుగాబులు పన్నిట జలకమార్చె పంచనవరత్నాలు బాగుగ జడవేసిరి కురులు వెప్పున వాల్చి లబాలుజడ లల్లిరి కురులు చక్కగదువ్వి పారుజాతములు ముడిచిరి ముఖము కయివడి దీర్చి మొగ మోహనాంగి

యనిరి, నుదుటతిలకమొప్పుగదీర్చి కొలికలనన్నంపు కాటుకిడిరి దొడ్డలతొడుగులు తనశాంతకిడిరి తేజమునయినతొడుగులు దేవిశ కిడిరి ఘనమయినతొడుగులు కౌసల్యసుత శాంతదేవికితొడిగి ఆకులు ట్టియిచ్చి తల్లిమడుపులందిచ్చెను సుతకితాంబూలముయిచ్చి చూచి సల్యపలికె చెదరకుండకవిడియుం నేర్పుతొ చేయవమ్మ పైటల్లపడచి చి నుకు గాజుబడని దేహంకడుమోసంవచ్చెనమ్మ అడుగుముందరవేసి అ తివగొబ్బున నడిచెను సుతమేడనడగా జూచితల్లులునవ్విరి కాంతకాల ముదాక చెలులారరుషియంటు పెరుచుకొందు రు దాక్షిణ్యంపుత్తునమ్మ బ్రిష్టురమ్మునమంచిరి గావింపతికిచితెదాగి మేడలందురు నేడుయేమొ సుదతిపతిస్తుతిని నొచ్చుకొంటు మనకాంతకి యేమివింతపలికిరి ఎదురు చూచువిభుడు వేగవెళ్ళుమని శాంతలందరుగూడి కౌసల్యకిట్లనిరి కౌస ల్యవేగమెరుషిమెడకు కూతురునంపించమనిరి సతిసమ్మతి పతివున్నతము లుజేసె పువ్వులుమేడలువదలి పూదోణిఅతివ నాకొరకు-రగించెను వె రస్తివానెలతినావిరహాగ్ని బాధకొన్ని సని, ధివెనిల్వకోలేవను చలువపు వ్వులశయ్యపై సతిపుహాముసవెళ్ళిరి అంతలో దశరథులు అర్ధాంగి మే డకొచ్చె సతిమెదురుగావచ్చి పతిపూజచేసెదేవి హంసతూలిక శయ్య ఆరాజుకూర్చుండె కనకపళ్లెరాల కర్పూరవిడియమిచ్చి కౌసల్యవిడియం గ గగనమున అందుకొనిరాజు పరిమళవస్తువుల సతిపతులుస్వీకరించిరి స తినిగాగిటజేర్చుకొని సంతోషమున బలికె సుతవేళభోగములు వేడుక లుదెల్పవలెను బహుకాల తపసిభోగముల మించుచుండెను మహారు షిమక్కు-వలు మగువచెల్లించెనేడు రాత్రిపగలురుషిని కనకమేడల నుం చవలెను కనకమేడలరుషిని నిలపేటిసూత్రము నీవనిగలదు సూత్రి ధా రువల్ల గుడిసూత్రముమించుచుండె శాంతకళ్యాణము జగతిపై వ్రా యుచుండె॥

శాంతకళ్యాణము సంపూర్ణము

స్త్రీలు పాడుకొనుటకుపయుక్తమగు

శ్రీ రంగ మాహాత్మ్యము

పబ్లిషరు:

కర్రా అచ్చయ్యా అండ్ సన్సు

ఈశ్వరా బుక్కు డిపో,

రాజమండ్రి.

శ్రీ విక్టోరియా ముద్రాలయమున

ముద్రింపబడియె

1937

వెల 0—1—0

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము

శ్రీమన్నాయణామీమూర్తినే శ్రీరంగముంజేరు పుణ్యాత్ములం గూడి కావేరీస్నానంబు చేసినమహాపాపంబుల న్విదలించి రంగమంది ద్వారంబునుంజేర నచ్చోటసప్తప్రాకారంబులంజూచి యాకోటలందాటి యాముందటంబోయి సహస్రస్తంభమంటపంబైనట్టి తిరుక్కోవిలద్వారంబులన్ జయవిజయులన్ సేవించి గర్భగృహంబందు ఫణాలంకృతుండైనట్టి యాశేషునిపై నీలమేఘశ్యామలదేహుండును లక్షణంబైనట్టికిరీటంబందు మరకత మాణిక్య వజ్ర వైఢూర్య నీలగోమేధిక పుష్యరాగంబుల ధగధ్ధగాయమానంబులై వెలుగుచుండ కర్ణంబులమీాద ముత్యాలచౌకట్లు మెరుంగుచున్న వైజయంతీవనమాలికలును సందిటిదండలునుహారకేయూర కటకాంగుళీయంబులును పాదంబుల పసిడిగజ్జలును అపరంజి యందెలును వామహస్తంబుతలక్రిందను దక్షణహస్తంబునన క్షయుగళంబునుంగలిగిన భూకాంతునిఁజూచిపదికోట్లసూర్యప్రభలుగలిగిన యద్భుతసేవ నాకన్నుల గరువుదీర నానందబాష్పంబు లొలుకపులకాంకిత దేహుండనయి దివ్యశ్రీపాదతీర్థ తలిఘుప్రసాదంబులకు డెందంబు మిగుల యానందముతో యెదురుచూచుచు సీతురువడి ఘళందు లీనమనస్కుండగుటంజేసి పంచసంస్కారుసింగావించి నాపంచరుహాపాతకంబులం బాపి సుజ్ఞానునింజేసి యీషణత్రయంబు విడచి పంచేంద్రియ బాధలం బాపి యహింస పరనారీ పరధన పరవస్తు పరకాంక్షలందుంఘు మమతలుడిపి కొలనులందుండు కమలంబులు సూర్యసంయోగమున కే ప్రకారమోఅట్లునామంబనెడి పద్మము నీనిలకయివల్యము గోరుచున్నది శ్రీమన్నారాయణా. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా ఆపద్బాంధ

వాలనాథరక్షకా గజేంద్రవరదా అహల్యాశాపవిమోచనా ఆర్త శరణ్యా దుష్టజన శిక్షకా శిష్టజనరక్షకా దయానిధే భవరోగవైద్యవటపత్రి శయనా వారిజనాభా మిమ్మునమ్మికొల్చిన హరిశ్చంద్రి పాండవులకు ప్రసన్నుండవయితివికృతయుగత్రేతాయుగ ద్వాపరయుగకలియుగనాటకసహస్రధారుండవయిచతుర్వేదంబులకునధ్యంతుడవయి పరబ్రహ్మస్వరూపుండవయిజనులకుభక్తి ముక్తిదాయకుండవయ్యును యనేకకాలంబు తపంబుజేసిన పాండవులకువయికుంఠపురంబుగలుగజేసితిరి విష్ణుభక్తియుక్తులకు సారూప్య సాయుజ్యపదవులొసంగితిరి. ఇట్టి పరమరహస్యంబుయెవ్వరేనియు త్రికాలములయందు భయముగలిగినవేళ నిద్రసమయముల యందు వినిన స్మరించిన యీపుణ్యచరితంబు పఠించిన భూతభేత పిశాచ బ్రహ్మరాక్షసాది గ్రహంబులు పరుగులిడు దురితంబుతొలగునయిశ్వర్యంబు గలుగు నిట్టిమంత్రంబుపదేశించినవారే యాచార్యులు ఇట్టి యాచార్యులేదయిన మనపూర్వచార్యుల గురుతెరిగి వీరిశేషంబులు అనుమాత్రముస్వీకరించుటచే కోటిజన్మంబులయందు జేసినపాపంబులు క్షమింపబడుగనుక నట్టిశేషంబుధరించిన భాగవతులే మాయాత్మసంబంధులని యానతిచ్చి యాప్రకారము తమకాలముగడిపి పరమపదము జేరిరిగాన నాజన్మంబు మీకే తెలుసును నమో నమో శ్రీరంగ నాయకా నమస్తే॥

—*నూటయెనిమిది దివ్యస్థలములు*—

శ్రీపురుషోత్తమా శ్రీకూర్మం లోలార్కం వైకుంఠరంగనాథం సర్పవీరం కనకగిరి కనకాంబరగిరి గోవర్ధనగిరి అంజనగిరి హస్తగిరిఆళ్వారులగిరి ఆంజనేయగిరి పాండురంగగిరి రామగిరి వేంకటేశ్వరద్వీపంహిరణ్యాద్రికుత్తాద్రి వృషభాద్రిఘటికాచలం శ్రీరంగం ప్రమోగం సత్యలోకం ఆకాశనగరం శబరిప్రకాశం ద్వీపానంతరం పంపాతీరం ఉత్సారసా

దంభక్తసారం భార్గీవాక్యం అనంతంఅనంతశయనం కుంభకోణపర్వతం విష్ణుకంచి శివకంచి అయోధ్య ప్రయాగ ద్వారావతి మధురమాయ కాశి అగ్నిపురం హిరణ్యపురం బదరికాశ్రమం నారాయణాశ్రమం నైమిశారణ్యం వింధ్యారణ్యంమహారణ్యం సుబ్రహ్మణ్యం బృందావనం భుక్తిస్థలం కపిస్థలం ఇంద్రస్థలంభూస్థలం మేఘపటలం గజస్థలంభక్తశంకం అవంతివజ్రిం కాదియుదయా గంగాసాగరం చంద్రవంతంసాలగ్రామం సాగరం సంగమ తృప్తిష్టి చిత్రికూట ధర్మపుర మారకపురిపాదపురి వింధ్యాద్రిపురి పరిణావపురి వ్యాఘ్రపురి హరిక్షేత్ర శ్రీవైష్ణవం వామనంతం పారియాత్ర సువర్ణకృతిక కరిమపటలం నిఖలసాగర శ్రీమహాద్వారం కురుసాయకం భద్రనందనం రవిమండలం హరికేశం పూర్ణమందిరం భీమసుఖం అహోబలం పద్ధాచలం హరిద్వార సప్తకోటీశ్వరం అళగిరి సింహాగిరి నరహరి మొదలుగాగల నూటమెనిమిది తిరుపతులలో జూచి సేవింప సమర్థుండగాను అన్నితిరపతులసేవ ఫలంబుయియ్యవే నమో నమో॥శ్రీవెంకటేశ్వరా॥

శ్రీకేశవ దామోదర మాధవాద్యనంతరామాయతే పరబ్రహ్మణే చతుర్ముఖపూజితే ఇక్ష్వాకుకుల హరిశ్చంద్ర మనుష్యకదభగీరథ దిలీప దశరథమహారాజ రామావతార్చితే విభీషణ సేవ్యమానే ఉభయ కావేరిమధ్యే సహస్ర ఫణిత శేషశయనే పరవాసుదేవ సప్తప్రాకార గోపురగరుడస్తంభ గరుడమంటప నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవ మహావైభవే ధనుర్మాస హరివాసరోదయకాల స్వర్గద్వారగోపురమార్గసేవ్యితే చంద్రపుష్కరిణీపున్నాగ తరుచిరనిలయే మరకత మాణిక్య వజ్రివైడూర్య గోమేధిక పుష్యరాగ నవరత్నఖచిత పాదప మంటప మంటపక్రీడావిలాసే అతల వితలసుతలరసాతలమహాతల తలాతల పాతాళ భూలోక భువర్లోక సువర్లోక మహాలోకజనలోక

తపోలోక సత్యలోకాదిచతుర్దశ దేవజన మునిజన సిద్ధజన భక్తజన నానాజన సకలలోకజన మోక్షప్రదాయికే ఉత్తుంగ మహామండన మణిమయ మకుటరత్నకిరీట శంఖచక్రగదాధరార్చితే కోటిచంద్రసూర్య ప్రకాశ శ్రీదేవి భూదేవి నీళాదేవి శ్యామలాదేవిఅష్టదిక్పాలకులబ్రహ్మ రుద్రాదుల శ్రీపాదసేవ్యకే యక్షకిన్నర కింపురుషగరుడగంధర్వ సిద్ధ విద్యాధర తుంబురు నారదాదుల గీతప్రసంగి సంగీతకోలాహల ప్రియ వాక్యనుతిసేవ్యకే శ్రీరంగనాయకే మమచేతో విహరత నమస్తే నమస్తే నమః.

—శ్రీవెంకటేశ్వర మాహాత్మ్యము—

దేవా మీదివ్యతేజస్సు సూర్యుండెరుగుమీ భుజబలంబుకోదండంబెరుంగు మీమహిమ విశ్వామిత్రుడెరుంగు మీవందనంబు వసిష్ఠవాల్మీకాదులెరుంగుదురు మీభక్తిదశరథుండెరు గు మీసత్యవాక్యములుకౌసల్యయెరుంగు మీశాంతగుణంబులుకైకయెరుంగు మీజిహ్వరుచి శబరియెరుంగు మీసాహసంబు వాయునందనుడెరుంగు మీకూర్మావతారంబు మందరగిరియెరుంగు మీస్వరూపంబులుమూలబలంబులెరుంగుదురు మీబాణప్రయోగప్రభావంబు రావణకుంభకర్ణాదులెరుంగుదురు మీమత్స్యావతారంబు మధుకైటభులెరుంగుదురు మీవరాహావతారంబుహిరణ్యాక్షుడెరుంగు మీనృసింహావతారంబు హిరణ్యకశ్యపుడెరుంగుమీపాదప్రభావంబు చక్రవర్తులెరుంగుదురుమీ రామావతారంబుఋషులెరుగుదురు మీబౌద్ధావతారంబు షోడశసహస్ర గోపస్త్రీలెరుంగుదురు మీకలికావతారంబుకలియుగరాక్షసులెరుంగుదురుఅనియెక్కుడై సటిమాధవావిష్ణూమహాద్భుతంబులైన మీదివ్యనామప్రభావంబుఅజామీళుడెరుంగు మీరుగోవర్ధనగిరియెత్తుట దేవేంద్రుడెరు గు మీగాననాదంబువేణునాదంబెరుంగుమీమిత్రప్రభావంబురుద్రుడెరుంగుమీసహ

సరినామంబులు పార్వతీదేవి యెరుంగు మీ కళ్యాణగుణంబులు ఆళ్వారాను
లెరుంగుదురు మీ మూపూజ సేయ సనత్కుమార సనక సనందనాదు లెరుంగుదు
రు మీపదధ్యానంబు సేయరో మాళముని అష్టావక్ర్త్రిండ అత్రేయుదు కశ్య
పుడు భరద్వాజుడు నెరుంగుదురు మీయస్త్ర ప్రభావంబు మహాకాయ
శిరచ్ఛేదనధ్వంస కుంభకర్ణ వజ్రదంష్ట్రి వజ్రకుంభ మహోదర మహా
పార్శ్వలంకాపురాడు లెరుంగుదురు ఇంద్రజిత్తు అకుయదు రావణగిరివజ్రా
యుధా సకలదేవ మోక్షానంతా విభీషణ ప్రతిష్టావనాచార్య శ్రీ
మద్వారాతీపురనిలయా గోవర్ధనసిఖల గోపిజన మనోహ... వేణునా
దవినోద శ్రీపారిజాతాపహరణా శిశుపాలశిరచ్ఛేదనా కాళింగమర్ధనాకౌ
స్తుభాభరణా శ్రీవత్సలాంఛనా శ్రీలక్ష్మీరుచకుంకుమాంకితయశోదానం
దనా మధురానాయకా మహామునిగణసేవితా ఉష్ణత్రయత్యాగా అ
క్రూరవరదా గజేంద్రవరదా నారదవరదా అంబరీషవరదా ద్రౌపదీఅభి
మానరక్షణా పాండవపక్షపాతీ విదురునివిందారగించినవాడా ప్రణుతవా
ల్మీకా సనకసనందనా సనత్కుమార యోగీంద్రదేవాబృందారకా అ
ప్రమేయా అగోచరా క్షీరాబ్ధిశయనా వటపత్రశయనా పారిజనాభా వి
శ్వామిత్ర గౌతమ జమదగ్ని వశిష్ట వాల్మీకి జాబాలి శాలవి ద్వీపవంత
ఋష్యశృంగ కుంభజ గార్గేయు కౌండిన్య శవన ప్రహ్లాద ప-శరపుం
డరీక వ్యాస అంబరీష శుక శౌనక రుక్మాంగద అర్జున బలివిభీషణాదు
లే నిన్నెరుంగరు నేనెరుంగ నెంతటివాడ నీవు పరబ్రహ్మవు పరంజ్యోతివి
ఈశ్వరుండవు మీదివ్యనామసంకీర్తన యెవ్వరు చదువుదురో యెవ్వరు
వ్రాయుదురో యెవ్వరు విందురో వారు ఆయురారోగ్య ఐశ్వర్య సంపద
సమృద్ధిగలిగి యుందురు. నీభక్తులయినవారికి అటుమీద మీరు వై
కుంఠము కలుగజేతురు గాన యిందుకు సందేహము లేదు శ్రీహరీ సిం
హగిరీ నరహరీ నమో నమో శ్రీవెంకటేశ్వరా॥

—*శ్రీఅలవేలుమంగ మాహాత్మ్యము*—

శ్రీఅలవేలుమంగా మనోహరామీనామంబులు అనంతంబులట మీగుణంబులు బ్రహ్మాదులకుదెలియ నశక్యంబట మీ రోమకూపంబును అపరిమిత బ్రహ్మాండంబు లణగియుండునట అట్టిబ్రహ్మాండబులోన చతుర్ముఖబ్రహ్మ మొదలుగాగల చరాచరస్థూల సూక్ష్మ జంతుజాలంబులు నిమిడియుండునట్టి బ్రహ్మనాళంబు మొదలుగానక చతుర్వర్షంబులు తిరిగి మీనామోచ్చారణంబున మిమ్ముగనియెనట అయితేయింకొక్కటిగలదు మీదాసులు మీరుండెడి విశేషస్థలంబులయిన నూటయెనిమిది దివ్యదేశంబుల నామస్మరణజేసినవినిన మోక్షార్హులగుదురట అలవేలుమంగా నమో నమో నమస్తే నమః॥

రాగము—అటతాళము

రంగపురిగనుగొంటినిఅంగాజనకుడుండె బంగారు విమానములను పరిజనములను రంగుగ ఉభయకావేరిపలంగ మధ్యరంగమునుండె రంగనైభోగతోడ చెలంగుచు కోర్కెలొసంగెడి॥కస్తూరి॥రంగపురిగ॥ ప్రాకారములారునొకటి ప్రబలుమంటపముకోటి పాకశాసనాది సురలుపట్టణములకెల్లమేటి ఆకాశమునొరయు గోపురములెన్నగ యిరవైయొకటి ప్రాకారములవలె గృహములు చెలగుచు కోటానకోటి॥రంగపురి ॥2॥ తిరుపతులను నూటెనిమిదివరతీర్థములను తొమ్మిదితిరుతేరులు మూడును బహుదివ్యతరముగానున్నది గరుడాళ్వారులసన్నిధి ఘనధ్వజస్తంభమునున్నది పారరంగని బలిపీఠముతొలకరి మెరుపయినది ॥ రంగపురి ॥3॥ కరులునాల్గునుగంటిని తురగమునొకటనగవింటి వరుసతో జయ విజయులున్నవయిభవము గనుగొంటిని పరవాసులశరనంటిని పరశుక రవములు

వింటిని పురమేలెడి అమరసింహ పుత్రికకయినళులగంటినిరంగపురీసుం దరమగు శేషశయ్య పొందిక కేపగ్రిణమిల్లితి। మందహాసనరదునియరవింద లోచను మొక్కితి। అంరివలెగాక రంగనియందే నామదినిలపితి। కంద ర్పజనకుండు కస్తూరిరంగని వేడితిని రంగపురీ ౨ పగుల్ పత్తును వృత్స వముపడియుద్ధముసేవించితి। భగవంతుని ఒయ్యారము పరువులకే దండమి డితి మగువలుయూటలుజూచితి। మరియాదవులకేల్మొగిచితి। సొగసుగ బంగారు గొడుగులు సొంపుతోజోహారునిడితి॥రంగపురీ ౬ వరుసతో ప న్నిద్దరు। ఆళ్వారులసేవించితి అరయులు గీతములుబాడి। అదివిసిసొక్క చునుంటిని।సరసిదళశ్రీపదాకాంగుళి।సాహసమున మ్రొక్కితి గురుతరము గకొట్టాయిని। కొలువుండగమై కేగచితిని॥రంగపురీ ౭ శ్రీశునిరాసతో త్సవ మును చిత్రమునేనేమందునుభూసులచేవేదగోష్టి పొందికచేవినుచుంటిని కేశవుపతి రంగనాయక। కేశవువందనములు నిడుచు। వాసిగరామాను నుజదాసునిజోగ్రివుమనివేడితి రంగపురీ

—*మధ్యమావతి—ఆటతాళము*—

రంగానీకిదెమంగళం। కస్తూరిరంగానీకిదెమంగళం।రంగాఖగరాట్తు రంగా। కలుషావిభంగా। నః మోహనాంగవయ్యారి ॥రం॥ హరీవిబుధవిహా రీ ఉభయకావేరీ తీరవిహారీవయ్యారీ రం అన్నాయితరులనెన్నా నెవరు నీకన్న నన్నుబ్రోవుమన్నావయ్యారీ రం లీలాశేషాంశుశీల కరుణాలవాల జగత్పరిపాలావయ్యారి రం అయ్యవరమ మాకియ్య నినునమ్మితిమయ్య నన్నుబ్రోవుమయ్యావయ్యారి రం హాసావసచిద్విలాసా శేషాచలవాసా ర్చిత పరమేశా వయ్యారి రంగా॥

సంపూర్ణము.

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA101B105
పుస్తకం పేరు	దశరత్నాలు పంచరత్నములు
తారీఖు	31 December 2025
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	163
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	P Jayamma
పేజీలు విడదీసినది	P Jayamma
స్కాన్ చేసినది	Nandini
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good